స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 121 * హైదరాబాద్ 9-5-1963 గురువారము * 4 పేజీలు 7 నయాపైసలు

14 వన్నెబంగారు నగలపై ఆంక్షలు

బొంబాయి, మే 8

14 క్యారెట్లూ అంతకంటే తక్కువ వన్నెగల బంగారు నగలపై అమ్మకపన్ను అరువదవ శాతం నుంచి రెండుంబావు శాతానికి తగ్గిస్తూ గుజరాత్ ప్రభుత్వము 7 శాతం నుండి 1 శాతానికి తగ్గిస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వము అమ్మకపన్ను పట్టాన్ని సవరించినట్టు, బంగారు వ్యవహారాల బోర్డు నేడు తెలియజేసింది. ఏప్రిల్ 17. ఏప్రిల్ 1 నుండి వరుసగా ఈ నిర్ణయాలు అమలులోకి వచ్చాయి. ఇతర రాష్ట్రాలలో 14 క్యారెట్ల వన్నెగల బంగారు నగలకూ అంతకంటే హెచ్చువన్నెగల బంగారు నగలకూ అమ్మకం పన్ను రేట్లలో తేడాలేదు.

యు. పి, ఉపఎన్నికల ఛాలెంజిని ఎదుర్కోండి

న్యూఢిల్లీ, మే 8: యు. పి. లో జరుగనున్న అమ్రోహా, ఫరూఖాబాద్, జాన్‌పూర్ లోకసభ స్థానాల ఉపఎన్నికల ఛాలెంజిని ఎదుర్కొని కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలని నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పార్లమెంటు సమావేశాలు ముగిసి వెళ్ళిపోతున్న యు. పి. లకు ప్రధాని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు. పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, బిహార్, మైసూరు ఉపఎన్నికల్లో కాంగ్రెసువిజయాల నాయన గుర్తుకు తెచ్చారు. శ్రీ సత్యనారాయణ సిన్హాను తిరిగి పార్టీ చీఫ్ విప్‌గా శ్రీ నెహ్రూ నేడు నియమించారు.

రైతునుండే ధాన్య సేకరణకు గ్రామాల్లో కొనుబడికేంద్రాలు

పండ్లతో ఆయుధాలతో స్వాగత ద్వారాలు

కాంగ్రెసు అధ్యక్షునికి మే 10న జరిగే బ్రహ్మాండమైన స్వాగతం వివరాలు

హైదరాబాద్, మే 8

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు మే 10న బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడనున్న సందర్భంగా ఆయనను ఊరేగించే రూటుపై చిత్రవిచిత్ర వైఖరులలో స్వాగత ద్వారాలు నిర్మిస్తున్నారు.

పురానాపూల్ వద్ద నిర్మించబడే స్వాగతద్వారం పూర్తిగా వేసవి కాలములో లభించే రకరకాల ఫలాలతో నిర్మించబడుతుంది. నగరంలోని పర్టీ, వర్గంవారు ఈ ద్వారం నిర్మిస్తున్నారు. అలాగే ధూల్‌పేటలో ప్రాచీన అధునాతన ఆయుధాలతో స్వాగతద్వారం నిర్మిస్తున్నారు. మొత్తం శ్రీ సంజీవయ్యను ఊరేగించే 20 మైళ్ళరూటులో ఇరవై పుష్పద్వారాలకు తక్కువకాకుండట పర్యటన కార్యక్రమం ప్రకారం శ్రీ సంజీవయ్యను సన్మానపరుస్తూ మైనపు జీవులో యీ దిగువ రూటు ద్వారా ఊరేగిస్తారు.

బేగంపేట విమానాశ్రయం, రేస్‌కోర్సు, [illegible] చిక్కడపల్లి, నారాయణగూడా, సుల్తాన్ బజార్, లిబర్టీ గూడా, అఫ్‌జల్‌గంజ్, చార్మినార్, పబ్లిక్‌గార్డెన్స్, పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, బేగంబజారు, సిద్ధంబర్ బజారు, మోజంజాహీ మార్కెట్, నాంపల్లి, పబ్లికుగార్డెన్స్, లక్డీకాపూల్, ఖయిరతాబాద్, లేక్‌వ్యూ గెస్టు హౌస్.

మళ్ళీ ఆ సాయంత్రం సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహం నుండి నిజాం కాలేజి, ఆబిడ్స్ లమీదుగా ప్రతాపగిరి కోటకి కాంగ్రెసు అధ్యక్షుని ఊరేగింపుగా తీసుకుపోతారు. ప్రతాపగిరి కోటలో ఆరాత్రి 7 గంటలకు బహిరంగసభలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తారు. నగరంలో ఈ స్వాగత సన్మానాలకు స్వాగతసంఘాధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ ఇతర సభ్యులతో కలిసి రేపు నగరంలో పర్యటించి పర్యవేక్షిస్తారు.

సికింద్రాబాదు డి.సి.సి. సమావేశం

సికింద్రాబాద్ డి. సి. సి. సమావేశమై కాంగ్రెసుఅధ్యక్షునికి మే 16న సన్మానం జరుపనిర్ణయించింది. ఈ సందర్భంగా మహబూబ్ కాలేజి గ్రౌండ్సులో బహిరంగసభ జరుగుతుంది.

డి. సి. సి కోరికపై మే 10న కాంగ్రెసు అధ్యక్షుని ఉదయం ఊరేగింపు రూటు బేగంపేట విమానాశ్రయం నుండి రేస్‌కోర్సు రాష్ట్రపతి రోడ్డు మీదుగా స్వాగత సంఘం ఆమోదించింది.

నేడు జరిగిన సికింద్రాబాద్ డి.సి.సి. సమావేశానికి కార్యక్రమంలో శ్రీ పి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

ఉన్నతవర్గాలపై వచ్చేఅవినీతిఆరోపణలు

విచారణకు శాశ్వత ఉన్నతాధికార కమిషన్ నెలకొల్పాలని పి. ఎస్. పి. కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, మే 8

మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు నిన్న రాత్రి ముగిశాయి.

పరిపాలనాసౌకర్యాలు పరిశుద్ధ వాతావరణములో సమర్థవంతముగా నిర్వహించుటకు వీలుగా ఉన్నత వర్గాలపై తరచు వచ్చే అవినీతి ఆరోపణలను (కేసులను) విచారించుటకు శాశ్వత ఉన్నతాధికార కమిషన్ ఒకటానే ఏర్పాటు చేయవలసిందని కోరుతూ సమావేశ సభ్యులు ఒక తీర్మానము చేశారు.

నగరంలో ఉంటున్న ప్రభుత్వ వ్యవస్థల కార్యాలయాలు,

కర్మాగార ప్రదేశాలకే తరలించడానికి నిర్ణయం

హైదరాబాదు, మే 8

నిజాం చక్కెర ఫ్యాక్టరీ కార్యాలయాలను ప్రభుత్వ నిర్వహణలో ఉన్న సంస్థల కార్యాలయాలను ఆయా కర్మాగారాలున్న ప్రదేశాలకేమార్చాలన్న రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ సిఫారసును రాష్ట్ర ప్రభుత్వము ఆమోదించినట్లు తెలుస్తున్నది.

నగరంలో ఉన్న కార్యాలయాలను కర్మాగార ప్రదేశాల్లోకిమార్చబడుచోట అక్కడ వసతి అభివృద్ధి చేసే వరకూ కొంత ఆలస్యం జరుగవచ్చునని తెలుస్తున్నది. చాలా కాలముగా రాష్ట్రంలోని వివిధప్రదేశాల్లోఉన్న ప్రభుత్వవ్యవస్థల అనేక కార్యాలయాలు నగరంలో ఉంటున్నాయి.

ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసు నిందితులకు బెయిలు మంజూరు

హైదరాబాదు, మే 8

ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసు నిందితులు శ్రీ ఇ. వి. పద్మనాభన్, అహ్మద్ మొహియుద్దీన్, శ్రీ వెంకటయ్యలను బెయిలు మీద విడుదల చేయాలని నేడు చీఫ్‌సిటీ మేజిస్ట్రేట్ శ్రీ జి. గురుమూర్తి రావు ఉత్తర్వులిచ్చారు.

ఈ కేసు ఆరవనగర మేజిస్ట్రేట్ శ్రీ కె. రామనారాయణరెడ్డి కోర్టులో విచారిస్తబడాలని కూడా చీఫ్ సిటీ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.

నిందితుల్ని బెయిలుమీద రు 2వేలు స్యూరిటీమీద విడుదల చేయవచ్చునని చీఫ్‌సిటీ మేజిస్ట్రేట్ స్పష్టపరిచారు.

నిందితులు మురుగూ మే 10వ తేదీన రివనగర మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుకావాలని కూడా ఆదేశించబడింది.

బ్రిటిష్‌గయానాలో కార్మిక సమ్మె

విరమణకు విఫల ప్రయత్నాలు

జార్జిటౌన్, మే 8

ఇక్కడ 10 రోజులనుండి సాగుతున్న సమ్మెను విరమింప చేయడానికై బ్రిటిష్ గయానా ప్రభుత్వము మరియు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ మధ్య జరిగిన సంప్రదింపులు విఫలమైనవి.

ప్రభుత్వ కార్మిక సంబంధాలబిల్లుకు ఆక్షేపణగా ఈ సమ్మెను ట్రేడ్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసింది. ఈ బిల్లు ఏ కార్మిక సంఘాన్ని యజమానులు గుర్తించాలో నిర్దేశిస్తున్నది. బ్రిటిష్ గయానా ప్రధాని డాక్టరు చెడ్డీజగన్ ఈ కార్మికసమ్మె చట్టవిరుద్ధమని ప్రకటించారు.

శ్రీమాలకొండారెడ్డిఎన్నికపై శ్రీ పైడా అభ్యంతరం

శాసనమండలికి అసెంబ్లీ నియోజక వర్గం నుండి క్రిందటేడు జరిగిన ఎన్నికలఓట్లు మళ్ళీలెక్కింపు

హైదరాబాద్, మే 9

అసెంబ్లీ నియోజకవర్గం నుండి రాష్ట్రశాసన మండలికిజరిగిన ఎన్నిక సందర్భంగా పోలయిన ఓట్లు తిరిగి లెక్కింపబడాలని ఏకసభ్య ఎన్నికల న్యాయస్థానం (న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి నేడు ఉత్తర్వు చేశారు.

1962 జూన్ 25న ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలందు శ్రీ పైడా వెంకటనారాయణ మరి 12 గురు 10 స్థానాలకు పోటీ చేశారు. సింగిల్ ట్రాన్స్‌ఫర్ ఓట్ ఓటుపద్ధతిని రైతు తిక ప్రాతినిధ్య ప్రాతిపదికపై ఓటింగ్ జరిగింది.

ఈ ఎన్నికలో శ్రీ పైడా వెంకటనారాయణ 1.21 ఓట్లతేడాతో ఓడిపోయారు. కాగా గెలుపొందిన శ్రీ మాలకొండారెడ్డి తదితరుల ఎన్నికకు అనేక లోపాలుపోలింగులో అభ్యంతరం చూపుతూ శ్రీ పైడా వెంకటనారాయణ పెట్టుకొన్న దరఖాస్తుపై నేడు ఓట్లను తిరిగి లెక్కించాలని ఉత్తర్వు [illegible] శ్రీ మాలకొండారెడ్డి [illegible] శ్రీ విశ్వనాథరెడ్డి చెల్లుబాటు [illegible] లాడినట్లుకూడా ఆరోపించబడింది.

ట్రిబ్యునల్ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వారి యెదుట ఓట్లు తిరిగిలెక్కించడం మే 19న జరుగుతుంది.

పిటిషనర్ తరపున శ్రీ వి. సి. జైన్, శ్రీ కె. వెంకటాచార్యులు, శ్రీ మాలకొండారెడ్డి తరపున శ్రీ రాజగోపాలరెడ్డి ప్రభృతులు వాదించారు.

సికింద్రాబాద్ మోండా బజార్లో నేతాజీవిగ్రహం

సికింద్రాబాదు, మే 8

సికింద్రాబాదు మోండా బజారు వీధిలో 19 వేలతో తయారుచేయబడే నేతాజీ సుభాష్‌చంద్రబోస్ కాంస్యవిగ్రహాన్ని ప్రతిష్ఠాపించాలని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం నిర్ణయించింది.

డిప్యూటీ టౌన్‌ప్లానర్ సూచనపై విగ్రహ ప్రతిష్ఠాపనస్థలం రాష్ట్రపతి రోడ్డు నుండి ఇక్కడికి మార్చబడింది.

పూర్లియా జిల్లాలో 12 ఆకలిచావులు

గత 5 నెలలలో తటస్థించినట్లు శ్రీ అరుణ్‌చంద్రఘోష్ వెల్లడి

కలకత్తా, మే 8

[illegible] పశ్చిమబెంగాల్‌లోని పూర్లియా [illegible] ఆకలిచావుల వల్ల [illegible] 5 మాసాలలో 12 మంది మృత్యువుకు [illegible] మృతి అయినట్లు [illegible] లోని సేవక్ సంఘ కార్యదర్శి శ్రీ అరుణ్ చంద్రఘోష్ నిన్న యిక్కడ విలేఖరులకు తెలిపారు.

ప్లానింగ్ కమిషన్ తలంపు

చైనా నమ్మకద్రోహం పట్ల తేనెటీగ పగల

బుద్ధగయ, మే 8

అహింసాప్రవక్త బుద్ధుని అనుయాయులుగా మారి కూడా బౌద్ధమతానికి పుట్టినిల్లైన భారతదేశం మీదనే కత్తి దూసి దండయాత్రి జరిపిన చైనా విధానం పట్ల మామూలు తేనెటీగలు కూడా ఎంత రోషకషాయితాలయ్యాయో నేడు తెలిసింది. బుద్ధజయంతి ఊరేగింపు ఒకటి ఈ ఉదయం మహాబోధి దేవాలయంలో ప్రవేశిస్తుండగా అందులో డజన్ మందిని తేనెటీగలు కుట్టాయి. ఒక చైనా బౌద్ధభిక్షువు, నలుగురు టిబెట్ లామాలు, ఇద్దరు సింహళ బౌద్ధులు, బిహార్ పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టర్ నేడు తేనెటీగల బారికి గురయ్యారు.

ఇరువురి మృతి

హైదరాబాదు, మే 8

వరంగల్ [redacted] తాలుకా ధర్మారం గ్రామంలో నివసిస్తున్న ఒక బాలుడు ప్రమాదవశాత్తు ఇరువురు [illegible] యిక్కడికి అందిన వార్తను బట్టి నేడు తెలిసింది. ఎన్ని ఇళ్లు పరశురామప్రీతి అయినవో వివరాలందలేదు.

గ్రామబ్లాకు స్థాయిల్లోపరిపాలనా వ్యవహారాలు సరిగాలేవని కెంద్రవ్యవసాయ పరిశీలక బృందాల నివేదిక

న్యూఢిల్లీ, మే 8

వివిధ రంగాల్లో ఆర్థికాభ్యున్నతి సాధనకు అడ్డంకులుగా ఉంటున్న లోటుపాట్లను ప్రతిష్టంభనలను తొలగించి సూచన ప్రణాళికను సక్రమంగా ప్రయోజన పూర్వకముగా అమలుపరిచే నిమిత్తము ఈవేళ ప్లానింగ్ కమిషన్ ఒక సమీక్షా సమావేశము జరిపింది. నేడు రెండు గంటలపాటు వ్యవసాయరంగంలోని లోటుపాట్లు పరిశీలించబడ్డాయి. రైతు తన ఫలసాయాన్ని మార్కెటుకు కొంపోయి ఏదో వెలకు తెగనమ్ముకోకమునుపే నేరుగా రైతునుండే ధాన్యాన్ని సేకరించేయంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని నేడు ప్లానింగ్ కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

రైతుకు ముచిధర గిట్టునట్లుగా ప్రభుత్వమే ధాన్యాన్ని సేకరించి వాణిజ్య సౌకర్యాలు కల్పించే యంత్రాంగము గురించిన వివరాలు మళ్ళీ యీ వెలాఖరుకు జరిగే మరో సమావేశంలో ప్లానింగ్ కమిషన్ ఆలోచించనున్నట్లుకూడా తెలుస్తున్నది. [illegible] గ్రామాల్లో కూడా ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఏర్పరచాలని నేటి చర్చల అనంతరము నిర్ణయించబడింది.

నేడు ప్లానింగ్ కమిషన్ సమావేశానికి ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మురార్జీ దేశాయి, టి.టి. కృష్ణమాచారి, గుల్జారీలాల్ నందా- మొత్తం సభ్యులందరూ హాజరైనారు.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ నందా గత ఆరు నెలల్లో వివిధ రంగాలందలి, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తూ విద్యుచ్ఛక్తి, రవాణా, పక్కు ఉత్పత్తి రంగాలందు పరిస్థితి అభివృద్ధి చెందిందన్నారు.

వ్యవసాయోత్పత్తుల అభివృద్ధిలో నడవడికను ప్లానింగ్ కమిషన్ గమనించింది. రైతుకు కావలసిన వస్తువులన్నీ అందజేసే ఏర్పాట్లతో పాటు స్థానిక స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ఠం చేయాలని కమిషన్ భావించింది.

గ్రామబ్లాకు స్థాయిల్లో సరైన సహకారం లేదనీ, రైతులకు కావలసిన వస్తువులు సరిగా అందిచడం జరుగడం లేదని గత మాసంలో ఐదు రాష్ట్రాలకు పంపబడిన కేంద్ర వ్యవసాయ పరిశీలక బృందాలు తమ నివేదికలో పేర్కొన్నాయని తెలుస్తున్నది, సహకార సంఘాలు బలముగా ఉన్నచోట్లనే రైతుకు పరపతి సౌకర్యాలు లభిస్తున్నాయి. కాని మిగిలిన చోట్ల రైతుకు సహాయమేదనని అభిప్రాయాలు తెలిపాయి. వ్యవసాయ శాఖ ఉద్యోగుల్ని తరుచు తరలించి చేయడం కూడా ఒక లోపముగా అభిప్రాయాలు తమనివేదికలో పేర్కొన్నాయి.

విత్తనాల సీజన్‌కు కొంతముందుగానే ధాన్య సేకరణ ధరలను ప్రకటించాలనీ ఏదో మార్కెట్ కేంద్రాల నుండి ధాన్య సేకరణ జరుపడమే కాక మారుమూల గ్రామాలలో కూడా రైతునుండి నేరుగా ధాన్యం సేకరించేందుకు గ్రామగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవలసిందని కమిషన్ భావించింది.

పారిశ్రామిక పథకాలు

అతగా ప్రగతి పాలించని పారిశ్రామిక పథకాలను గూర్చికూడా ప్లానింగు కమిషన్ సమీక్షించినప్పుడు తగు అభివృద్ధి కనిపించనందున అనేక పారిశ్రామిక పథకాలకిచ్చిన లైసెన్సులు రద్దుచేయబడవలసి వచ్చినట్లు గమనించబడింది. పెట్టుబడి సరుకుల దిగుమతులపై అధికార పత్రాలివ్వడములోను, లైసెన్సు లివ్వడములోను జాప్యాన్ని తొలగించాలని కోరబడింది కూడా. పారిశ్రామిక పథకాలు నిర్మాణ స్థాయిలోనున్నచోటే జాప్యాన్ని కురుపుతున్న సమస్యలు తొలగించేందుకు సాంకేతిక సర్వీసును అందజేయగల ఇంజినీరింగు డిజైన్ సంప్రదింపుల యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలనీ ప్లానింగు కమిషన్ భావించింది.

సాంకేతిక విద్యారంగం

భవన పరికరాలు, అర్హులైన సాంకేతిక నిపుణులు, విదేశీద్రవ్యము మున్నగు లోట్లవల్ల దేశంలో సాంకేతిక విద్యాప్రగతికూడా సరిగాలేదని ప్లానింగు కమిషన్ తలపోసింది. యీ విషయంలో ఇంకా పరిశీలన నడుపబడగలదు.

కార్మిక-యాజమాన్యవర్గ సంబంధాల విషయంలో ప్రభుత్వ రంగములోని పరిశ్రమలు మార్గదర్శకముగా నిలవాలనికూడా ప్లానింగు కమిషన్ సూచించింది.

రాష్ట్రప్రభుత్వాలు ప్లానింగుబోర్డులు స్థాపించాల్సిన అవసరం కూడా పక్కాగా గుర్తించబడింది.

ఎక్కువ ధరకు చక్కెర అమ్మినందుకు జరిమానాలు

హైదరాబాదు, మే 8

కిలో రూ 1-18 కు అమ్మవలసి ఉన్న చక్కెర రూ 1-45 కు అమ్మినందుకు నేరానికి బైర్తాబాద్‌లోని దుకాణదారు శ్రీ అనంతరావుకు మూడవ నగర మేజిస్ట్రేటు శ్రీ యాదగిరిరావు రు. 75లు జరిమానా విధించారు.

చక్కెర బ్లాకుమార్కెటు ధరలకు అమ్మిన నేరానికే మరోముగ్గురు వర్తకులకు కూడా రూ 70 చొప్పున జరిమానాలు పడ్డాయి. స్వల్పముగా వ్యాపారం చేసుకొనే ఒకవ్యాపారస్తులకి రూ 40 జరిమానా వేశారు.

దుకాణంలో ధరలపట్టికను ప్రదర్శించడానికు శ్రీ మోహన్‌లాల్ అనే వ్యాపారికికూడా రూ 25 లు జరిమానా విధించబడింది.

నగరంలో అత్యవసర వస్తువులను అధికధరలకు అమ్మడాన్ని నిరోధించేందుకై పోలీసుశాఖ ఒక ఉద్యమము ప్రారంభించింది. నిన్న పోలీసుశాఖకారులు నాంపల్లి, పంజగుట్ట, సైఫాబాదు ప్రాంతాల్లో దుకాణాలసుతనిఖీ చేసి అనుమతులు నమోదు చేశారు. బేడీస్సులో పోలీసుల్ని దుకాణాలకు పంపి చక్కెర ఏ ధరలకు అమ్ముతున్నదీ అధికారులు తెలుసుకొనివెళ్ళి చర్యలు తీసుకుంటున్నారు.

రాష్ట్రంలో నిర్ణీతధరలకు చక్కెర సప్లయికి ఎట్టి ఇబ్బందీలేదనీ ఫ్యాక్టరీలవద్ద కావలసినంత స్టాకు ఉన్నదనీ నిజాం చక్కెర ఫ్యాక్టరీ ప్రతినిధి ఒకరు నేడుతెలిపారు. నిజాంసుగరు ఫ్యాక్టరీ ను డి నెలకు 40 వేల బస్తాల చక్కెర ఆంధ్రప్రదేశ్‌కు 14 వేల బస్తాలు మైసూరుకు విడుదలవుతున్నదట.

163 మంది నీగ్రో విద్యార్థుల అరెస్టు

బర్మింగ్‌హామ్, మే 8

వర్ణ వివక్షతపట్ల ఆక్షేపణ తెలియజేస్తూ ప్రదర్శనలు జరిపిన 163మంది నీగ్రో విద్యార్థులను పోలీసులు నిన్న యిక్కడ అరెస్టు చేశారు.

అంతర్ రాష్ట్రచోరుడు పన్నాసింగ్ అరెస్టు

హైదరాబాదు, మే 8

అంతర్ రాష్ట్ర చోరబృందానికి చెందిన ప్రముఖుడు పన్నాసింగ్‌ను నగర పోలీసులు నిన్న అరెస్టుచేశారు. పన్నాసింగ్ ఢిల్లీప్రాంతవాడట.

ఆతనివద్ద పోలీసులకు ఒక సైపు రైటర్, నగరంలోని ఒక తోకు బట్టల దుకాణం నుండి దొంగిలించబడిన కొంత వస్త్రం దొరికాయి. చేసిన తాళాలు వేసినట్లు ఉండగా పన్నాసింగ్ ఆబట్టల దుకాణంలో చోరబడి దొంగతనం చేశాడట.

పన్నాసింగ్ వద్ద మరో సైపురైటరు, రేడియో, ఒక సైకిలుకూడా పోలీసులు అరెస్టు చేశారు.

మేజిస్ట్రేట్ ముందు కాతనిని తేగా నాల్గు రోజులు పోలీసు కస్టడీలో ఉంచేట్లు ఉత్తర్వు లివ్వబడ్డాయి.

అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీ ఆర్. ఎ. సుబ్బారావు దర్యాప్తు సాగిస్తున్నారు.

యు. పి. లో చక్కెర రేషనింగ్

లక్నో, మే 8

ఉత్తర ప్రదేశ్‌లో పంచదార రేషనింగ్ ప్రవేశపెట్టబడింది. ఇప్పుడు సరసరి దుకాణాలు మహాకార్డ్సులో రేషన్ కార్డులమీద పంచదారను వినియోగదారులు కొనుక్కోనవచ్చు.

యు. పి. సివిల్ సప్లైస్ మంత్రి జగ్‌మోహన్ సింగు బెగి ఈ పథకాలాన్ని ప్రతికల వారికి అందిస్తూ తోకు వర్తకులు ప్రభుత్వం గుర్తించిన డీలర్లకు చక్కెరను సరిగా సరఫరా చేయడంలేదని అన్నారు.

పాకిస్తాన్‌లో ప్రతిపక్షనాయకుల అరెస్టు

కరాచి, మే 8

వల్లిమ పాకిస్తాన్ పోలీసు నిన్న కరాచి, లాహోర్‌లలో ఏడుగురు ప్రతిపక్షనాయకుల అరెస్టు చేసింది. పాకిస్తాన్ పీనల్ కోడ్ 124-ఎ సెక్షన్ క్రింద ఈ అరెస్టులు జరిగినవి. అరెస్టు చేయబడినవారిలో కరాచి ముస్లింలీగ్ శాఖ అధ్యక్షులు ఎ.ఎ.లారీ ఉన్నారు వీరు కాక షేఖ్ అబ్దుల్ మజీద్ సింధీ, మహమూదుల్ హసన్ ఉస్మాని, మహమూద్ అలీ ఖుర్షీద్, ఖాజా మహమ్మద్ రఫీక్ అరెస్టు చేయబడినారు.

శ్రీ నెహ్రూ ప్రకటనకు భూటో కినుక

ఢాకా, మే 8

కాశ్మీర్ సమస్యపై గౌరవప్రదమైన సమాన ప్రయోజనకరమైన పరిష్కారానికి వచ్చే అవకాశాలన్నిటినీ రద్దుపరిచి ఏమాత్రం సందుదొరకనియకుండాచేయడం అవసరమని ఇండియా తలపెట్టినట్లుంది-అని పాకిస్తాన్ విదేశాల మంత్రి భూటో అన్నారు.

ఇండియాకు చేయు ఆయుధ సహాయానికి, కాశ్మీర్ సమస్యకు సంబంధమేమీలేదని నిన్న ప్రధాని శ్రీ నెహ్రూ కావించిన స్పష్టీకరణపై వ్యాఖ్యానిస్తూ భూటో ఢిల్లీలో ఆ రోజు ఘోరకాశ్మీర్ చర్చలు జరుగవలసిఉండగా శ్రీ నెహ్రూ ఇట్లా ప్రకటించడము దురదృష్టకరమన్నాడు.

[illegible] తెలంగాణ, [illegible] కృష్ణమాచారి, సూర్యనారాయణ [illegible] కాశ్మీర్ [illegible] పరిస్థితి [illegible] వారసత్వ [illegible] భారతదేశం [illegible] భూటో [illegible] భూటో [illegible] దిక్కు వచ్చారు.

పాకిస్తాన్‌లో పరిశీలించి దీబ్బకు ఆర్థికసంఘం ఉపసంఘపు బలి

వాషింగియాన్, మే 8

పాకిస్తాన్‌లోని మెరలో పెళ్ళివారి ఇంటిపైకి పిడుగుపడ్డ ఫలితంగా విషాదము నలుదెసల ప్రకటమవుతున్నది. వధువు తల్లి, సోదరి ఈపిడుగుదెబ్బకు వెంటనే అసువులు అయ్యారు.

వధువు తీవ్రమైన గాయాలుతగిలినవి. కాని, దురదృష్టంకొద్దీ ఆ మెకూడా వివాహానికి మృత్యుదేవతకు బలికాక తప్పలేదు. వధువు బంధువులు పలువురికి గాయాలు తగిలినవి వారిని ఆస్పత్రిలో చేర్చారు.

విపత్తులో ఉండిన వరుడు, ఆయన పరివారం మాత్రం ఈ ప్రమాదంనుండి బయటపడ్డారు.

ఎక్కువగా సాయంకళాశాలల ఏర్పరచాలి

పట్టిమర్తి, మే 8

ఐదుసంవత్సరాలకయి కేంద్రం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని గ్రహించి రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ సాయంకళాశాలల ఏర్పాటు చేయాలని కేంద్ర విద్యా సలహాబోర్డు నిన్న సిఫారసు చేసింది.

పదవతరగతి కళాశాలల కమిటి అందచేసిన రిపోర్టును ఈ బోర్డు ఆమోదించినది. ఈ బోర్డులోని మహిళా సభ్యులు మైసూరు, మధ్యప్రదేశ్, అస్సాం, గుజరాత్ ఉపమంత్రులు కేంద్రఉపమంత్రి పాండరమ్ రామచంద్రన్ మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు కాబట్టి సాయంకళాశాలలలో విద్యను అభ్యసించేందుకు అవకాశాల ఇవ్వాలని కోరారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీనూరుల్ హుదా కొన్ని కళాశాలలు ఏర్పరచి అని సాధించే ఫలితాలు పరిశీలించి చూడాలని ఇట్టి కళాశాలలలో తొలుత ఉద్యోగాలు చేస్తున్నవారికే ప్రవేశమివ్వడం తగునని అభిప్రాయపడ్డారు.

కళాశాలలకు కేంద్రము ఎంత సహాయాన్ని కొనసాగించబోతుందో గ్యారంటీ ఇవ్వ[illegible]

పాకిస్తాన్ మంత్రి వర్గం విస్తరణ:

అయూబ్ వెల్లడి

ఢాకా, మే 8

మంత్రులు నేషనల్ అసెంబ్లీలో తమ సభ్యత్వాన్ని కొనసాగించే విషయంపై సుప్రీంకోర్టు తీర్పువెంటనే తమ మంత్రివర్గాన్ని విస్తరిస్తానని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న ఇక్కడ తెలిపారు.

రాజ్యాంగం ప్రకారం మంత్రులు నేషనల్ అసెంబ్లీలో సభ్యులుగా ఉండరని ఢాకా హైకోర్టు ఇటీవల రూలింగ్ ఇచ్చింది.

హైకోర్టుఇచ్చినరూలింగ్‌ను పురస్కరించుకొని, పాకిస్తాన్ మంత్రివర్గ సభ్యులతరఫున సుప్రీంకోర్టులో అపీలు దాఖలు చేయబడింది.

నేపాల్‌తప్ప పెక్కు దేశాలనుండి తనకు ఆహ్వానాలు అందాయనీ, అయితే స్వదేశంలోనే పని మిక్కుటంగాఉన్నందున ఎటూ పోలేదని అయూబ్‌ఖాన్ అన్నారు.

మే 9న అయూబ్‌ఖాన్ ఖట్మండ్ వెళ్లనున్నారు.

కలకత్తాలో కలరా వ్యాధి తగ్గుదల

కలకత్తా, మే 8

కలకత్తాలో విషమరూపం ధరిస్తున్న కలరా వ్యాధిని అరికట్టేందుకు గయికొంటున్న సత్వర చర్యలను తీవ్రతరం చేయడంవల్ల గత వారములో వ్యాధి కొంచం తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తున్నది.

లండన్ విమానాశ్రయంలో భారత రైల్వేల ఉన్నతాధికారి మృతి

లండన్, మే 8

భారత రైల్వేలకు చెందినసిగ్నల్స్ విభాగం అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ పులుకు పి. గోస్వామి (51) ఈ వేళ లండన్ విమానాశ్రయంలో విమానంలోనే చనిపోయారు. ఆయన వైద్య చికిత్సకు పారిస్ నుండి న్యూయార్క్‌కు డిప్యుటేషన్‌పై వెళ్తున్నారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వుల వల్లకల్గుతున్నప్రయోజనంకొద్ది

మేలిమి బంగారం బ్లాక్ మార్కెట్‌లో అమ్ముడుపోతున్నది

లక్నో, మే 8

బంగారాన్ని దొంగచాటుగా మన దేశానికి చేరవేసే వ్యాపారాన్ని ప్రభుత్వం నిరోధించవలసినదిపోయి ప్రభుత్వము అమలు పరచిన బంగారు కంట్రోలు ఉత్తర్వుల ప్రయోజనం పూర్తి కాదని అఖిలభారత స్వర్ణకారుల సంఘ అధ్యక్షుడు భవానీ శంకర్ సోని ఇక్కడ తెలిపారు. ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీసోని ప్రజలు 22 వత్తు బంగారు నగలకై మోజు పడటాన్ని నమ్మకంచారు బ్యాంకులోభాతాకన్నా ఇట్టి నగలు ఎంతో మెరుగన్నారు. బంగారు కంట్రోలు ఉత్తర్వులవల్ల స్వర్ణకారులకు బాధలు హెచ్చాయి. ప్రభుత్వానికి కల్గినలాభం ఇప్పటికి బ్లాకుమా[illegible] బంగా[illegible]

115 యేండ్ల ఆరోగ్యవంతురాలు

తాండేపల్లి గూడెం, మే 8

ఇక్కడికి 6 మైళ్ళదూరంలో వున్న ముదపురం గ్రామంలో 115 యేండ్ల వయసుగల వృద్ధమహిళ ఒకతె మంచి ఆరోగ్యముతో వున్నట్లు యిక్కడికి దూరమైన వార్త లందాయి. ఆమెకు కొడిపాటి దృష్టిమాంద్యమేర్పడినప్పటికి దైవదత్తమైన గృహకృత్యాల నిర్వహణలో చురుకుగా పాల్గొని పనులన్నింటిని చక్కబెట్టుచున్నట్లు వార్తలలో పేర్కొనబడినది. ఈవృద్ధురాలికి పెక్కుమంది పిల్లలు, మనుమలున్నారట.

కల్తీపాలు అమ్మిన వర్తకులిద్దరికి జరిమానాలు

హైదరాబాద్, మే 8

కల్తీపాలను అమ్మాడని ఇ. సత్యయ్య అనే పాలవర్తకునిపై పెట్టబడ్డ కేసును నగర 6వ మేజిస్ట్రేట్ శ్రీ బి. రామనారాయణరెడ్డి విచారించినందుకు రూ. 80 లు జరిమానా విధించారు. ఇదే నేరముచేసిన మహ్మద్ హాయత్ అనే మరో పాలవర్తకునిపై పెట్టబడ్డ కేసును నగర నాలుగవ మేజిస్ట్రేట్ విచారించి వానికి రూ. 100లు జరిమానా విధించారు. ఈ ఇద్దరు వర్తకులపై కార్పొరేషన్ ఫుడ్ ఇన్స్పెక్టరు కేసులు పెట్టారు.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైన మీ కెట్టికారణము వల్ల నైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనము, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. షరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.

సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.

మేనేజర్ కులీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

నాంపల్లి చమన్, సయాజియాలాజ్ ఎదుట, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్- (ఆం. ప్ర.)

నేటి రాత్రి

జనతా ప్రొడక్షన్స్:

పరివర్తన

(తెలుగు)

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 6-30, 9-30.



గృహస్థి

అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహూ

సంభాషణలు:

పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు: పకిల్ సంగీతం: రవి

మరియు బెరంగాబాద్, జాల్నా, లాతూర్, గుల్బర్గా, నిజామాబాద్, వరంగల్, నాందేడ్. BAIHAR

శోభకృత్ సం॥ వైశాఖ బ॥ పాడ్యమి
రా 1-7 విశాఖ సా 5-32
రా వ 9-59 మొ: 11-46 వరకు
(శాలివాహన శకము: 19-2-1885)
9-5-1963 గురువారము

> "అనులోమంబున సృష్టియు జనవర ప్రతిలోమ వృత్తి సంహారముం గల్గును జనన ప్రళయంబులం దనకు బహుత్వంబు నేకతయు శోభిల్లున్."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

9 మే 1963

గురు వారము

స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ

—(o)—

స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ

గారి శిలా విగ్రహము క్రొత్తఢిల్లీలో పార్లమెంటు భవనము ముందు ప్రతిష్ఠించుట జరిగినది. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గారు మోతీలాల్ నెహ్రూ శతవార్షికోత్సవసంఘ అధ్యక్షులుగా యీ శిలా విగ్రహమును పార్లమెంటుకుఅర్పించినారు. ఈ సందర్భమున జరిగిన సమావేశము విశేషాలు పత్రికలలో ప్రకటితమైనవి. మోతీలాల్ నెహ్రూ గారి గుణగణాలను వర్ణించుచు యీ సమావేశములో చాల ఉత్తేజకరమైన ప్రసంగములు గావించినారు. బహుముఖ ప్రజ్ఞా సమన్వితమై, త్యాగశోభితమైన మోతీలాల్ వ్యక్తిత్వము భారత ప్రజానీకమునకు సుపరిచితము. ఆయన జీవితమును గూర్చి దేశములో ప్రచారమునందున్న అనేక కథలు ప్రజలకు ఆయనపట్లగల ఆదరాభిమానములకు నిదర్శనములై యున్నవి.

మోతీలాల్ నెహ్రూ ఒక మంచి కుటుంబమున జన్మించి, ఉదాత్త సంస్కృతిని అలవర్చుకొన్న విశిష్ట వ్యక్తి; ఉర్దూ, పర్షియన్ భాషలతో పాటు ఆంగ్ల భాషను అభ్యసించి న్యాయవాద వృత్తిని ఆయన స్వీకరించినారు; ఆ వృత్తిలో ఆయనప్రతిభ అద్వితీయమైనదని ప్రఖ్యాతి గాంచినారు. కూలంకషమైన న్యాయశాస్త్ర పరిజ్ఞానము ఆయనకు న్యాయవాద శ్రేణిలో ప్రముఖ స్థానమును కలుగజేసినది. ఈ వృత్తిలో ఆయన లక్షల రూపాయలను ఆర్జించినారు; మహాభోగములను అనుభవించినారు; జీవిత మాధుర్యమును సంపూర్ణముగా చవిజూచినారు. అయినప్పటికిని దేశ మాత పిలుపును అందుకొని మహాత్మా గాంధిదేవ్ విత్తుడై ఆయన తన సర్వస్వమును త్యాగము గావించినారు. ఇది మన దేశ చరిత్రలో ఉజ్వలమైన ఘట్టము. అన్నిటికన్న మిన్నగా ఆయన భారత జాతికిసమర్పించిన గొప్పకానుక ఆయన పుత్రరత్నము, మన ప్రియతమ నాయకుడైన శ్రీ జవహర్‌లాల్.

రవీంద్రుడు, మోతీలాల్ నెహ్రూ ఇద్దరును ఒకే రోజు జన్మించినారని చెప్పుదురు. భిన్న రంగాలలో యీ ఉభయులును ఉన్నతోన్నత స్థానాలను అలంకరించి దేశానికి అసమానమైన కీర్తిని తెచ్చినారు. కాపునవే యీ ఉభయుల శతవార్షిక జయంతులను రెండు సంవత్సరముల క్రింద ఆసేతుహిమాచలము మహావైభవముగా జరిపినది. ఈ ఉభయుల జీవితాలు భారత జాతికి మార్గదర్శకాలు. మోతీలాల్ నెహ్రూ వ్యక్తిత్వము హిమాలయ పర్వతమవలె ఉన్నతమైనది; సముద్రమువలె గంభీరమైనది; మహామేధావియైన మోతీలాల్ భారత పార్లమెంటేరియన్‌లలో అగ్రగణ్యుడు ఆనాడు ఆయన కేంద్ర శాసనసభలో ఇంగ్లీషు ప్రభుత్వానికి ప్రతిపక్ష నాయకుడుగా నుండి ఆయన చేసినప్రసంగాలు, చూపిన చాకచక్యము సదా సంస్మరణీయములు. భారత జాతికి స్వాతంత్ర్యము కావలెనను తీర్మానమును కేంద్ర శాసనసభలో ప్రవేశపెట్టి దానిని శాసన సభచే అంగీకరింప జేసిన మహా గౌరవము మోతీలాల్ నెహ్రూకు దక్కినది. స్వపక్షము చేతనే గాక ప్రతిపక్షులచేతగూడ గౌరవింపబడిన మహనీయవ్యక్తి మోతీలాల్ నెహ్రూ.

మోతీలాల్ నెహ్రూను స్మరించినప్పుడు ఒకసంగతిప్రత్యేకముగా చెప్పవలసి యుండును. భారతదేశానికి స్వాతంత్ర్యము రాకముందే మోతీలాల్ నెహ్రూ మనకు ఉత్తమ రాజ్యాంగమును నిర్మించి యుండిరి. ఆనాడు దేశములోని గొప్ప న్యాయవాదులు, మహామేధావులు, దేశభక్తులు ఒకచోట సమావేశమై రాజ్యాంగ రచనకు ఒక సంఘమును [redacted] ఆ సంఘమునకు మోతీలాల్ నెహ్రూగారు అధ్యక్షులుగా యెన్నుకొనియుండిరి. ప్రయోజనులందరికిని ఓటు హక్కు నీయవలెననియు, ప్రాథమిక స్వాతంత్ర్యాలను రాజ్యాంగబద్ధము గావించవలెననియు, సమస్త భారతదేశానికి ఒక సుప్రీంకోర్టును నెలకొల్పవలెననియు, పార్లమెంటరీ విధానాలను అవలంబించవలెననియు మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన నెలకొల్పబడిన యీ సంఘము దేశానికిస్వాతంత్ర్యము వచ్చుటకు అనేక సంవత్సరాలకు ముందే ఉద్ఘాటించినది. దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత మనము యేర్పాటు చేసికొనిన రాజ్యాంగములో యీ అంశముల నన్నింటిని చేర్చుకొనుట జరిగినది. మోతీలాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవ బహుముఖమైనది; మహోజ్వలమైనది; చరిత్రాత్మకమైనది. ఇటువంటి మహాపురుషుల శిలా విగ్రహము స్వయముగా రాష్ట్రపతి పార్లమెంటుకు సమర్పించుట సర్వవిధాల సముచితముగా నున్నది.

మున్సిపల్ కార్పొరేటర్‌కు రు. 100 జరిమానా

హైదరాబాదు, మే 8

అధికార బాధ్యతల్ని నిర్వహిస్తున్న ఒక పోలీసు అధికారిని అటకాయించిన నేరానికై శ్రీ ఈశ్వరయ్య అను మున్సిపల్ కార్పొరేటర్‌కు నిన్న మున్సిపల్ మేజిస్ట్రేట్ సయ్యద్ రజాక్ హుసేన్ రు. 100 జరిమానా విధించారు. జరిమానా చెల్లించకుంటే 3 నెలల జైలు శిక్ష అనుభవించాలి.

శ్రీ ఈశ్వరయ్య జరిమానా చెల్లించారు.

1962 మే 25 న అప్పల్ గంజ్ పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ మనోహర్ ప్రసాద్ ఎక్సయిజు చట్టం ప్రకారం కేసులనమోదు చేస్తుంటే శ్రీ ఈశ్వరయ్య అడ్డుకల్లుడుకాణంవద్ద అతనిని అటకాయించారట.

అవాంతర స్థితిలో శాస్త్రీయ పరిశోధనలకు అత్యధిక ప్రోత్సాహం

న్యూఢిల్లీ, మే 8

ఒక అణువు నుంచి సత్ఫలయోజనాలను, అణుశక్తిని పొందాలంటే అందులోని ప్రోటాన్లు, ఎలక్ట్రాన్లు, న్యూట్రాన్‌ల గతి తప్పించాలి. అణువులో ఒక చైతన్యం, ఒక విధమైన సంక్షోభం కలిగించినప్పుడు మాత్రమే దానివల్ల ప్రయోజనాలు సిద్ధిస్తాయి. అదేవిధంగా యుద్ధం లేదా యుద్ధప్రమాదం కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితి మూలముగా శాస్త్రపరిశోధనకు బ్రహ్మాండమైన ప్రోత్సాహం కలుగుతుంది. ఈ సంవత్సరం సైన్సులో నోబుల్ బహుమానాలు గెల్చుకొన్న అయిదుగురు శాస్త్రజ్ఞులు కూడా యుద్ధకృషికి సంబంధించిన పనిలో నిమగ్నులైనవారే. యుద్ధం అన్న మాట వినిపించేసరికి సైనికులు జారులుతీరి మార్చిజేస్తూ వెళ్ళే సన్నివేశాలు, టాంకులు, తుపాకులు, నౌకాదళాలు, విమానదళాలు - ఇవి స్ఫురణకు వస్తాయి. న్యాయతః స్ఫురణకు రావలసింది ఇది కాదు. రక్షణ కృషిలోసన్నిహిత సంబంధకల శాస్త్రజ్ఞులు మన స్ఫురణకు రావాలి. సైనిక దళాలకు మద్దుగుడు సామానులు, ఆయుధాలు, సాధనసామగ్రులు ఆహారం, వస్త్రాలు, మందులు మొదలైనవన్నీ సరఫరాచేసేది వీరే అన్న విషయం సామాన్యముగా అందరూ మర్చిపోతూంటారు.

అన్ని రంగాలకు యుద్ధకృషి విస్తరణ

పూర్వం యుద్ధవస్త్రాలు కమ్మరులు సైనికులకు ఆయుధాలు తయారుచేసేవారు. గుర్రాలకు నాడాలను వేసేవాళ్లు సైనికుల అశ్వదళాల వెంట వెళ్ళేవారు. మందు సైన్యాలు కదలి వెళుతూ ఉంటే వెనుక మనుష్యులు ఆహారం, నీరు బండ్లలో తీసుకొని వెళ్ళేవారు. అదంతా పాతకాలం. ఆ రోజులు పోయాయి. యుద్ధంలో ఉపయోగించే కొత్తరకం ఆయుధాలు రావడంతో యుద్ధం సంక్లిష్టమైంది. విశేషంగా సర్వకాల సర్వావస్థలలోనూ సైన్యం సన్నద్ధంగా ఉంచేందుకుగాను అనేకవేల మందిని శాశ్వతముగా నియమించవలసివచ్చింది. సైనికులతోడు వారి వెనుక అనేకమంది కార్మికులు, ఇంజినీర్లు, సాంకేతికజ్ఞులు శాస్త్రజ్ఞులు కృషి చేయవలసి వస్తున్నది. వీరు చేసే కృషికిక్రమంగా ప్రాధాన్యం వచ్చింది. ఆవిధంగా యుద్ధరంగం - కేవలం యుద్ధం జరిగే ప్రదేశానికి పరిమితం కాకుండా ప్రయోగశాలలకు, వర్క్‌షాపులకు కూడా విస్తరించింది. సాంకేతిక యుగములో యుద్ధపాటవం ఈ ప్రయోగశాలలు, వర్క్‌షాపులపైనే ఆధారపడి ఉంది.

మన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ భారతదేశం అణుబాంబు తయారు చెయ్యకూడదని నిర్ణయించుకొన్నదని అనేకసార్లు స్పష్టంచెప్పారు. అయితే భారతదేశం తయారుచేయగల అనేక ఇతర ఆధునిక ఆయుధాలు ఉన్నాయి.

"ఈ వస్తువులన్నీ సాధ్యమైనంత వరకు ఇక్కడే- మన దేశంలోనే తయారుచేయడానికి గట్టి కృషి చెయ్యాలి. మన పరిస్థితి పూర్వంకంటే మెరుగ్గా ఉన్నదని నా విశ్వాసము. మనకు పారిశ్రామిక ప్రాతిపదిక ఏర్పడింది. ఈ ప్రాతిపదికపై శాస్త్రజ్ఞులు కృషిచేస్తే ఇప్పుడు భారతదేశంలోనే ఏదైనా మనం తయారుచేసుకోవచ్చు" అన్నారు శ్రీ నెహ్రూ.

సైనికుల సౌకర్యాల కల్పన

మన మాతృదేశ సరిహద్దులను సంరక్షిస్తున్నజవాన్లకు సౌకర్యాలుకల్పించే నిమిత్తం కృషి జరుగుతోంది. దేశమన్ని రాష్ట్రాలు కూడా రక్షణలో నిమగ్నులై ఉన్న లేదా పోరాటములో జరిగిన సైనికులకు, మృతులైన సైనికులకు సంబంధించిన యోగ్యమైన భూమిని, ఇతరభూములు, వ్యవసాయం చేయడానికి ఉచిత ఇతరులెవ్వరూ లేరు. గతంలో భూములు కేటాయించడాలను బట్టి చేశాయి. యుద్ధం అయ్యేవరకూ వారి లోపలి జవానులు బయటకు వచ్చిన వెంటనే వారికి భూములు ఇవ్వడానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంతవరకు కేటాయింపు జరగని బంజరు భూములన్నీ కూడా ప్రభుత్వ ఆధీనములో ఉంచడం జరిగింది. మాజీ సైనికులకు, పోరాటంలో వికలాంగులు లేదా అశక్తులైన జవానుల కుటుంబాలకు భూములు ఇవ్వడానికిగాను అస్సాములో వ్యవసాయయోగ్యమైన 21,000 బిఘాల బంజరు భూములు విడిగా కేటాయించి ఉంచారు. వీరిలో రక్షణ సర్వీసుల సిబ్బందికి చెందిన ఒక్కొక్క కుటుంబానికి అయిదేసి ఎకరాలు కేటాయించడానికి ఏర్పాట్లు జరిగాయి. ఇదేవిధంగా గుజరాత్, జమ్మూ, కాశ్మీరు, కేరళ, మధ్యప్రదేశ్ మహారాష్ట్రాలలోకూడా మాజీ సైనికసిబ్బందికి వ్యవసాయ భూములు కేటాయించడానికి ఏర్పాట్లు జరిగాయి. ఇంటికి తిరిగివచ్చే ప్రతి సైనికునకు అయిదు ఎకరాల చొప్పున ప్రభుత్వ భూములు కాగుచేసి వ్యవసాయానికి సిద్ధంచేసి ఇవ్వడానికిఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిగ్రామములోనూ ఆ గ్రామానికి భూములలో 20 శాతం భూములు ఇలా సైనికులకు కేటాయించే నిమిత్తం ప్రత్యేకించారు.

పంజాబీ సైనికులకుగాను రాజస్థాన్ ప్రభుత్వం ఒక లక్ష ఎకరాలు, మధ్యప్రదేశ్ ప్రభుత్వం మరో లక్ష ఎకరాల భూమి ప్రత్యేకించడం జరిగింది. భూములులేని మాజీ సైనికులకు, వారి కుటుంబాలకు భూములు ఇవ్వడానికిగాను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, హిమాచల ప్రదేశ్ పరిపాలనాధికార వర్గాలు కూడా తగు ఏర్పాట్లు చేస్తున్నాయి. మాజీ సైనికులకు తోటలు పెంచుకోడానికిగాను అండమాన్, నికోబార్ దీవులలో 10,000 ఎకరాలు ప్రత్యేకించి ఉంచాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

హైతి నుండి యు.ఎస్. పౌరుల ఉపసంహరణ

వాషింగ్‌టన్, మే 8

హైతి రాజ్యపరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తూఉన్నందువల్ల ఆ దేశములో గల 15 వందల అమెరికన్ పౌరులను ఖాళీచేయించుటకు యు.ఎస్. స్టేట్సు ప్రభుత్వం పూనుకుంటున్నది.

హైతిలోగల 220మంది యు.ఎస్. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు ఖాళీచేయించుటకు తొలిదశలో తీసుకోబడినవి. వీరుకాక 13వందల యు.ఎస్. పౌరులు హైతి లో ఉన్నారు. [illegible] రేపునుండి [illegible] అమెరికన్ [illegible] లు తమ యు. ఎస్. పౌరులు [illegible] ఉపయోగించుకోగలరు.

ఢిల్లీలో జరిగే ఇండో-పాక్ సంప్రదింపులకు మధ్యవర్తి ప్రతిపాదన

వాషింగ్‌టన్, మే 8

ముందు జరుగబోవు ఇండియా-పాకిస్తాన్ సంప్రదింపులకు ఐక్యరాజ్యసమితి లేక అమెరికన్ మధ్యవర్తి హాజరయ్యే అవకాశాన్ని గూర్చి ఢిల్లీలో చర్చింపబడినదని దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

గతవారము ప్రధాని నెహ్రూతో బ్రిటిష్ కామన్వెల్త్ కార్యదర్శి డంకన్ శాండ్స్ సంప్రదించినప్పుడు ఈ ప్రతిపాదనపై చర్చించాడట. ఐతే దాన్నిగూర్చి ప్రధాని నెహ్రూ అవునని కాదని నిర్దిష్టముగా తమ అభిప్రాయాన్ని తెలుపలేదట.

భారతప్రభుత్వం కాశ్మీర్ తదితర అసరిష్కృతాంశాల పరిష్కారానికి బ్రిటను లేక యు.ఎస్. మధ్యవర్తిత్వాన్ని స్వీకరించుటకు [illegible] 1 గంటవరకు [illegible] దని [illegible] టైమ్ [illegible] పట్టుగూడా-నిగ్నల్ [illegible] కమూ [illegible] పంపు-ఫోర్మన్ [illegible] సూర్యున [illegible] పైన బార్బుడ్ వైర్ [illegible]

పని ప్రారంభించాలిస్తు, మే 8

[illegible] పనిప్రారంభించాలిస్తుంపనుసంమారు 2 చెల్లింపుపై అయన భార్య, సికింద్రాబాద్, సెంట్రల్ ఇంజినీరింగ్ డిపోలో పనిచేస్తూ [illegible] ఇంజినీర్ [illegible] గోదలో సంభవించిన [illegible] మృతిచెందారు. [illegible] కుటుంబ సభ్యులలో మరో ముగ్గురికి స్వల్పగాయాలు తగిలాయి. పోలీసులకు అందిన సమాచారములో యీ ఘటనంచా ఉత్పత్తిదారుడు పెంట్లిండ్లసీజన్‌లోవచ్చేగిరాలేనిపట్టుతో ఉనికియి కొంత మందుగుండు సామగ్రిని యింట్లో వుంచాడని పోలీసులకు అందిన సమాచారంలో తెలుపబడినది. ఈ పేలుడు ప్రమాదంవల్ల అయింటి పరిసరాలను కదిలించివేసిందని చెప్పించిన వీడియో ఆర్పకుండా అజాగ్రత్తగా మందుగుండు సామగ్రి నిల్వలపై [illegible] వాటు వేయటవల్ల యీదుర్ఘటనకు తట్టస్థించినట్లు వార్తలో పేర్కొనబడినది.

జోగిపేటలో వజీర్ పొగాకు రైతుల ఇక్కట్లు

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, మే 8

జోగిపేట వజీర్ సుల్తాన్ ఫ్యాక్టరీకిచెందిన పొగాకు రైతులకు సౌకర్యములు లేక అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఈ కంపెనీకి చెందిన రైతులు మిక్కిలి శ్రద్ధతో కష్టపడి మంచిపంటను ఉత్పత్తిచేసే వారు. ఉదాహరణకు మిన్నూర్, కొడిప్యాక, చెప్పేల్ల మొదలగు గ్రామాలు మెదకు జిల్లాలో (ప్రముఖపాత్ర) వహించాయి. దీనిని పురస్కరించుకొని వజీరు సుల్తాన్ కంపెనీ, చార్మినార్ సిగరెటు ఫ్యాక్టరీ జోగిపేటలో కేంద్రమును ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం రైతులకు పొగాకు విత్తనాలు, నారు, ఎరువులు మొదలగునవి సహాయంచేయుచు శాసనము ప్రకారము ప్రభుత్వ ఇన్స్పెక్టర్ల వద్ద రికార్డు చేయించడము, రహదారి యిప్పించడము, సరుకునకు తట్టలు ఇచ్చి తమ కార్యాలయములోకి తీసుకుపోవటము, ధరలు రైతులవద్ద సంతృప్తికరమైన ధరలకు ఖరీదు చేయడము జరిగింది. వీన్ని చూచి రైతులు వందల ఎకరాలలోవేసిన పొగాకు వేలాది ఎకరములుగా మారినది. కాని ఎరువులు సహాయము చేయడము తప్ప ఎలాటి యితర సహాయము చేయడం లేదు. ధరలు ఇష్టమున్నట్లు వేయించుకున్నారు. దీనిచే రైతులు అనేక బాధలు పడుచున్నారు. ఇట్టి పొగాకును బజారులో విక్రయము చేయదలచిన యితరులు కొనజాలరు. ప్రభుత్వ అధికారులు ఒకవైపు చట్టబద్ధమైన ఇబ్బందులు పెట్టడము, కంపెనీ వారు ధరలు ఎక్కువ వేయకపోవడము. సమయానికి తట్లు యివ్వకపోవడము, తగిన సౌకర్యములు చేయకపోవడము మరీ దారుణంగా ఉంది. అంతేగాక ఈ ఇబ్బందులను సానుభూతితో వినే నాథుడు లేడు. కావున వజీర్ సుల్తాన్ ఫ్యాక్టరీ అధికారులు ప్రథమసారి యిచ్చిన సౌకర్యములు పంట్రమించి చేయగలరని రైతులు కోరుతున్నారు.

ప్రయివేటురంగంపై గట్టి నిఘా

బోస్ కమిషన్ నివేదికపై లోకసభచర్చలో డిమాండు

న్యూఢిల్లీ, మే 8

దాల్మియా-జైన్ సంస్థల వ్యవహారాలను గురించిన వివియన్ బోస్ కమిషన్ నివేదికపైమొన్న లోకసభచర్చలో కుమారి లీలా అడ్మినిస్ట్రేషన్ ద్వారా ప్రయివేటు రంగముపై గట్టి తనిఖీ అమలుపరచాలని పలువురు డిమాండు చేశారు.

కమిషన్ నివేదికలో పేర్కొన్న వ్యక్తులపై చర్చలు తీసుకోవడంలో ప్రభుత్వము జాప్యంచేస్తున్నదని పంమీదాతీ(కమ్యూ), ద్వివేదీ(పి.ఎస్.పి.) లు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆయా సంస్థలవారు తాము చెప్పుకోవలసినవి చెప్పుకొనే అవకాశమివ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోరాదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ కృష్ణపాల్ సింగ్ అన్నారు. ఇంతకూ వివియన్ బోస్ కమిషన్ నివేదికలో దోషులవిషయం ఇదమిత్థముగా తేల్చబడనేలేదని జనసంఘ సభ్యుడు శ్రీ త్రివేది అన్నారు.

దేశంలో ధనికవాడ గుత్తాధికారం ప్రజలకుకూడా చర్యలు తీసుకోవాలని శ్రీ ఎన్. సి. స్టాన్లీ ప్రసంగిస్తూ ప్రకటించారు. ప్రయివేటు సంస్థల్లో అక్రమాలు సాగనందుకూడా కంపెనీ లాసవస్తే చాలనిశ్రీమతి లీలాకాంత్ కోరారు. రేపుకూడా చర్చ సాగనుంది.

7వ నగరమేజిస్ట్రేట్ నివేదికపై హైకోర్టు న్యాయమూర్తి ఉత్తర్వు

హైదరాబాదు, మే 8

లోషన్ కానం అపహరణ కేసును విచారణచేస్తున్న 7వ నగరమేజిస్ట్రేట్ జుడీషియల్ నుండి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ [illegible] తీర్పును తోరాం. నేడాయన ఈకేసులోని సలుగురు ముద్దాయిలు పెట్టుకున్న పిటిషనుపై విచారణ జరిపారు.

ప్రపంచ ప్రత్తిసమస్యల పరిశీలన

బెంగుళూరులో ప్రపంచ ప్రత్తి సలహాసంఘం సమావేశం విశేషాలు

బెంగుళూరు, మే 8

ఇక్కడ జరిగిన అంతర్జాతీయ ప్రత్తి సలహా సంఘపు 22 వ వార్షిక సమావేశంలో ప్రపంచంలో ప్రత్తి పంట బాగా పెరిగిపోవటం, ప్రత్తి వాడకం తగ్గిపోవటం, ఈరెండు సమస్యలను గురించి చర్చ జరిగింది.

ఈ సమావేశానికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభోత్సవము చేశారు. 40 దేశాల ప్రతినిధులు ఇందు పాల్గొన్నారు. ఇటీవల కృత్రిమ నూలు ఎక్కువగా తయారౌతున్నా ప్రత్తిని జవుళి వ్యాపారంలో ప్రధాన మూలాధారంగా వినియోగించటం మాత్రము తగ్గదని తమకు విశ్వాసం ఉన్నదని ఆయన చెప్పారు.

ప్రత్తి తనస్థానం నిలబెట్టుకొనేందుకు ఎదుర్కొవలసివచ్చే ఇబ్బందులను అమెరికా వ్యవసాయ ఉపమంత్రి జాన్ పి. డంకన్, జూనియర్ వివరించారు. అమెరికా మినహాయించి తతిమ్మాదేశాలలో ప్రత్తి పంట పెరగడంచేత నిలవలు పెరుగుతున్నవని అన్నారాయన.

ఈ సీజనులో ప్రపంచములో పండే ప్రత్తి ప్రపంచ అవసరాలకు సరిపోగా 26 లక్షల బేళ్లు మిగులు ఉంటుంది. అమెరికాలో నిలవ ఉండే ప్రత్తిలో పెరుగుదలకు ఇది ఇంచు మించు సమానంగా ఉంటుంది. ప్రపంచంలో ప్రత్తి అదనముగావండటానికి బాధ్యతఅమెరికాది కాదు కనుక ఆ అదనపు పంట భారాలను అమెరికా భరించజాలదని ఆయన అన్నారు.

అమెరికాలో ప్రత్తి నిలవలు పెరిగి పోవటంవల్ల్యా అంతర్జాతీయమార్కెటులో ప్రత్తి ధరలు స్థిరంగా ఉండేటట్టు చూడటం ప్రత్తి పండించి ఎగుమతి చేసే అన్ని దేశాలకు కావలసిన విషయమని శ్రీ డంకన్ అన్నారు. ప్రపంచ ప్రత్తి పంట, అవసరాలు,ధరలు గురించిన సమస్యలు కేవలం ఒక్క అమెరికాకు సంబంధించినవి మాత్రమే కాదని ప్రపంచ దేశాలన్నీ చాలా ఆ విషయమై శ్రద్ధ తీసుకోవలసి ఉంటుందనీ ఆయన చెప్పారు.

ఈ షష్ఠహా సభ సెక్రటరీ - జనరల్ శ్రీ జె. సి. స్టాన్లీ ప్రసంగిస్తూ ప్రత్తి నిల్వలు తరిగిపోవటం చాల సంవత్సరాలుగా జరుగుతున్నదనీ, గతఅయిదేళ్లుగా ప్రపంచంలో ప్రత్తి సమృద్ధిగా పండుతున్నదనీ, ఈ సీజనులో 2 కోట్ల 10 లక్షల బేళ్ల ప్రత్తి పండి కొత్త రికార్డు సాధించబడిందనీ చెప్పారు.

అమెరికాలో ప్రత్తి పంటకు పరిమితులు విధించినప్పటికీ, రష్యాలో పంట తగ్గిపోయినప్పటికీ ప్రపంచం మొత్తం మీద లెక్కచేస్తే పంట చాల జాస్తీగా పండినట్లు తేలింది. ఈ సంవత్సరము ప్రత్తి వాడకంలో 10 లక్షలబేళ్లు తగ్గిపోయింది. అంతర్జాతీయ వాణిజ్యంలో అప్పుడప్పుడు వచ్చే మార్పులు ప్రత్తి ఈయేడు బాగా అమ్ముడు కాకపోవటానికి కొంతవరకు కారణమనీ, అయితే కృత్రిమ నూలు తయారవటం ముఖ్యకారణమనీఅన్నారు. 1962 లో రేయాన్ ఉత్పత్తి 6 శాతం, తతిమ్మా కృత్రిమ నూలు ఉత్పత్తి 23 శాతము పెరిగిందని సెక్రటరీ జనరల్ స్టాన్లీ చెప్పారు.

సమావేశం ప్రారంభంలో ఐసీఏసీ కార్యాలయం (సెక్రటేరియట్) సమర్పించిన నివేదికలో ప్రత్తి వాడకము ముమ్మరం జా గా పెరుగగలదన్న ఆశాభావం వ్యక్తమయింది. దిగుమతి దార్లవద్ద సరుకుచాల తక్కువగాఉన్నదనీ, ప్రత్తి ధరలు పెరిగితే అమెరికన్ ప్రత్తి విషయములో వారు అనుసరిస్తున్న - ఎప్పుడు కావలసిన సరుకును అప్పుడు కొనే - పద్ధతులలో మార్పు వస్తుందనీ తెలిపారు. ప్రెసిడెంటు చేసిన ప్రతిపాదనఫలితంగా అమెరికన్ ప్రత్తిధరలు తగ్గవచ్చునని అందువల్ల అమెరికన్ ప్రత్తికి పోయిన మార్కెటు మళ్ళా లభ్యం కావచ్చునని అందువెల్లడించ బడింది.

అమెరికాలో ప్రత్తి రైతు పండించే పంటకు పరిమితి విధించబడింది. అట్లా పండించిన పంటకు ప్రపంచ మార్కెటును మించిన ధర పలికి ఇవ్వబడింది. ఈ కొత్త శాసనం అమెరికన్ ప్రత్తికి ఎగుమతి దేశాలకు తక్కువ ధరలకు అమ్మటానికి వీలు కల్గిస్తుంది.

ముగ్గురుమీద, సెక్రటేరియేట్ రిపోర్టు ప్రకారం ఈ ఏడాది లాభసాటిగా ఉంటుందని అనుకొంటున్నారు. ఈ ఏడాది ప్రత్తిపంట పెరుగుదలకు కారణం ఎక్కువ ప్రత్తి వేయటం కాక జేసిన ఎకరాలలో ప్రత్తి ఎక్కువగా పండటమని తేలింది. ముఖ్యంగా ఇండియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లలో ఇలా ఎంతోప్రత్తి నండింది. మొత్తం ప్రపంచం ప్రత్తి, పంట దిగుబడులలో సుమారు 10 లక్షల బేళ్లు తక్కువ దేశాలలోనే కనిపించింది.

అంతర్జాతీయ ప్రత్తి వ్యాపారంలో తలఎత్తిన సమస్యల మూలంగా వాషింగ్టన్‌లో 1989లోఅంతర్జాతీయ ప్రత్తిసలహాసంఘం (ఇంటర్ నేషనల్ కాటన్ ఎడ్వయిజరీ కమిటీ) స్థాపించారు. ఇండియా అతిథ్యాన ఈ సంఘం వార్షికోత్సవం జరగటానికిదే తొలిసారి. 1945 లో పదిసభ్య రాజ్యాలున్నాయి. ఇండియా కూడా ఉంది. సమితికి గానీ లేక ఆహార వ్యవసాయ సంస్థకు గానీ చెందిన సభ్య రాజ్యాలను కూడా ఐసీఏసీలో చేరవలసిందిగా కోరారు.

బెంగుళూరులో జరిగిన ఈ సమావేశంలో జాతీయచైనా, ఉగాండాసభ్యులుగా చేరినవి. దీనితో సభ్య రాజ్యాల సంఖ్య 40 కి పెరిగింది. వీటిలో ఎగుమతి రాజ్యాలూ, దిగుమతిరాజ్యాలూ ఉన్నవి. ఈ అంతర్జాతీయ ప్రత్తిసలహా సంఘం సమితి, ప్రపంచ ఆహారసంస్థతో చాల సన్నిహితంగా పనిచేస్తున్నాచట్టరీత్యా దీనికి దానితో ఎలాంటి సంబం

...ాబాద్ పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి :

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్లు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘ వ్యాధుల నిర్మూలనకు.

హైదరాబాదు నందు ప్రతి నెల 11 తేది.

ఉ॥ 10 నుండి సా॥ 4-00 వరకు

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్ (ఫోన్: 3340)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్ణీతకాలం తప్ప కుండుటకు విరుద్ధమానసములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy:
Jullundur City (India)



హైద్రాబాద్-ఎ

శుక్రవారం మే 10

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 గాంధీమార్గము, 7-30 ఎమ్. వెంకటరావు: వీణ, 7-45 పాండురంగ పరాకే: సితార్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 సుసర్ల శివరాం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి కిలే), 1-00 స్వాతంత్ర్యోద్యమ కృతులు, 1-30 పాండురంగ పరాకే: సితార్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాఠీలో తలకు, 7-00 తె-వా, 7-15 గాంధీవధ్ (హిందీ), 7-30 హైదరాబాద్ బి వలె, 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసునుండి కిలే), 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఎవరు విజేత? నాటిక (విజయవాడనుండి కిలే), 9-45 రూపకము (ఉర్దూ), 10-15 పాండురంగ పరాకే: సితార్, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎం. వెంకటరావు: వీణ, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి (నాటిక), 7-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఆంగ్లంలో, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 సుసర్ల శివరాం, 10-30 హైద్రాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని (హైదరాబాదునుండి కిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీమార్గము, 7-30 దత్తాడ పాండురంగరావు వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు (హైదరాబాదునుండి కిలే), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 బి. రామకృష్ణశాస్త్రి, 1-30 భారతదేశము-దైనా భూతము రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి రూపకము (హైదరాబాద్ నుండి కిలే), 7-45 సంగీత కచేరీ (మద్రాసునుండి కిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-30 ఎవరు విజేత? నాటిక రచన: వి, శివరామరావు, 9-45 దత్తాడ పాండురంగరావు: వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

మహబూబ్ నగర్ జిల్లాలో 3న్నర లక్షల సివిల్ సప్లయిస్ బకాయలు

మహబూబ్ నగర్, మే 8

సివిల్—సప్లయిస్ బకాయలక్రింద ఇంకా రు. 359714.94లు వసూలు చేయాల్సి ఉన్నదని గతవారం రివెన్యూఅధికారుల సమావేశములో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ దస్తగిరి ఖురేషీ తెల్లడించారు.

మా సత్రయ తనఖదోట్సులో రివెన్యూ డివిజనల్ ఆఫీసర్లు యిచ్చిన ఆదేశాల మేరకుతహశీల్దార్లంతా వ్యవహరించాలనిరూఢా ఆయన తెలిపా.

శ్యామలా భారతీయసంగీత విద్యాలయం

గతశుక్రవారమునాడు శ్యామలా భారతీయ సంగీతవిద్యాలయం అను సంగీతపాఠశాలను శ్రీ వి సుబ్బారావు ప్రారంభించారు. మహబూబ్ నగర్‌లో సంగీతప్రియులున్నారని తగుసమర్థత గల విద్వాంసులూ ఉన్నారనీ ఆయన ప్రస్తావించారు.

శ్రీ సుబ్బారావు తవితరులు అరంతరము కచేరిచేశారు.

కుటుంబనియంత్రణకు సంచార శస్త్రశాల

పాలమూరు జిల్లాలో ప్రాంతంలో కుటుంబనియంత్రణకై పురుషుల కుద్దేశించిన శస్త్రచికిత్స జరిపేందుకు సంచారయూనిట్ ఒకటి పనిచేస్తున్నది. ఇటీవలగా ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ భర్గా గారి మాల్లో పర్యటించి కుటుంబ నియంత్రణావశ్యకతను నచ్చజెప్పారుకూడా.

పాపారెడ్డిగూడా గారి మంలో 7 గురికి డా॥ రతన్‌సింగ్ శస్త్రచికిత్స చేశారు. బుర్గుల మరి అయిదుగ్రామాలలో శస్త్రచికిత్స నిర్వహణకు మరో యూనిట్ ఏర్పాటైంది.

నార్వే నౌక మునక

ఫార్సుండ్, మే 8

నార్వేజియన్ వాణిజ్య నౌక రాండ్‌బ్రోవిగ్‌కు నిప్పంటుకున్నదని ఇది అంట్లాంటిక్ సముద్రంలో మునిగిపోతున్నదని తెలుస్తున్నది. [illegible]

పంటతెగుళ్ల నివారణ పద్ధతుల పరిశోధనలు

భారతదేశంలో బ్రిటిష్ సంస్థ నెలకొల్పుతుంది

లండన్, మే 8

వ్యవసాయ పంటలకు వచ్చే తెగుళ్లను, పైర్లకువచ్చే పీడలను "అక్కడికక్కడే" నివారించే పరిశోధన కేంద్రమును ఫిసన్స్ లిమిటెడ్ అనే బ్రిటిష్ సంస్థ భారతదేశంలో నెలకొల్పనున్నది. ఇట్టి మరొక కేంద్రమును దక్షిణాఫ్రికాలో ఏర్పాటు చేస్తామని ఫిసన్స్ లిమిటెడ్ అధ్యక్షుడూ, బ్రిటిష్ ఉత్పత్తి మండలి అధ్యక్షుడు అయిన నెథర్‌సార్స్ ప్రభువు చెప్పారు. వ్యవసాయోత్పత్తులకూ ఆకలినుంచి విముక్తికి గల సంబంధాన్ని విశదంచేసే ప్రదర్శన లండన్‌లో- ప్రారంభోత్సవంలో యీ సంగతి చెప్పారు.

విదేశాలలో పరిశోధనలను ఎక్కువచేసి అవసరమైన దేశాలలో, ప్రయోజనాలుంటే దేశాలలో సాంకేతిక శిక్షణ సౌకర్యాలను ఎక్కువచేయడం తమ సంస్థ విధానమని రూడా నెథర్‌సార్స్ ప్రభువు వివరించారు.

ఢిల్లీలో ఆవ్రో-748 రకం విమానం ప్రదర్శనలు

న్యూఢిల్లీ, మే 8

ఆసియా ఆఫ్రికా దేశాలలో ఆరు వారాలపాటు జరుపనున్న ప్రదర్శనలో భాగముగా పాలం విమానాశ్రయములో ఆవ్రో-748 (రెండపరుసు) విమానము నేడు ప్రదర్శనల జరిపింది. ఈ ప్రదర్శనకు మాంచెస్టర్ యొక్క హాకర్ సిడ్లి ఏవియేషన్ సంస్థ ఏర్పాటు చేసింది. ఈరకం విమానాలు హాకర్ సిడ్లిసంస్థ సహకారముతో కాన్పూర్‌లోని విమానాల ఉత్పత్తి డిపోలో తయారు చేయబడుతవి. ఈ [illegible] రెండు [illegible] నాలు నిర్మించబడిన [illegible] చిన [illegible] ప్రమాద[illegible] రెండవ-పరుసలో మొదటి విమానము కాన్పూర్ డిపోలో ఈ సంవత్సరము రెండవ భాగంలో తయారు కాగలదు. 1964లో ఏడు విమానాలు 1965లో 12 విమానాలు ఉత్పత్తి చేయడానికి పథకము వేయబడింది.

నేడు ఆవ్రో విమానంలో రక్షణ ఉత్పత్తి మంత్రి రఘురామయ్య పౌర విమానయాన ఉపమంత్రి అహ్మద్ మొహియొద్దీన్ సర్‌పాల్ గోరె బూత్ సివిల్ ఏవియేషన్ డైరెక్టరు జనరల్ ఆర్. ఎస్. రట్టూ, సాంకేతిక అభివృద్ధి ఉత్పత్తిశాఖ డైరెక్టరు జె. పి. బాప్‌లా రక్షణ ఉత్పత్తి శాఖ కార్యదర్శి నంజప్ప ప్రయాణించారు.

పి. సి. సి. ల అధ్యక్షత కార్యదర్శిత్వం

ఎ. ఐ. సి. సి. కార్యదర్శి సర్క్యులరు

లక్నో, మే 8

మంత్రులు కాని, పార్లమెంటు సభ్యులు కాని పి. సి. సి. అధ్యక్షులుగాను కార్యదర్శులుగాను ఉండకూడదన్న కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయాన్ని అన్ని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు పాటించాలని ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి జగన్నాథరావు చంద్రకి ఒక సర్క్యులర్‌లో తెలిపారు.

ఈ సర్క్యులరు అన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు పంపబడినది.

ప్రాంతీయ సంఘ సమావేశం

హైద్రాబాదు, మే 8

రాష్ట్రప్రాంతీయ సంఘ సమావేశాలు యీనెల 2, 3 తేదీలలో శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షతన అసెంబ్లీ లోహాలులో జరిగాయి. మరమగ్గాలకు లైసెన్సులు యిచ్చే విషయములో ఉపసంఘమూదచేసిన 4వ నివేదికను సంఘ సభ్యులు సమావేశములో పరిశీలించి దానినిఆమోదించారు. వచ్చే ఆర్థికసంవత్సరానికి యీక్రింది మూడు ఉపసంఘాలు ఏర్పాటు చేయబడినవి.

వాటిపేర్లు యివి,- 1. స్థానిక పరిపాలన, ప్రజారోగ్యం. 2. విద్యా ఉపసంఘము. 3. అభివృద్ధి ఉపసంఘము రాష్ట్ర ప్రజారోగ్య, వైద్యశాఖలకు సంబంధించిన 1962వ సంవత్సరపు 5 బిల్లులను ప్రాంతీయ సంఘమామోదించింది. 1963వ సంవత్సరపు రాష్ట్ర సహకారసంస్థల బిల్లు, 1962వ సంవత్సరపు రాష్ట్ర గ్రామపంచాయతీల బిల్లు ఆయా ఉపసంఘాలకు పంపుటకు ప్రాంతీయ సంఘ సభ్యులు విశ్వసించారు. ప్రాంతీయ సంఘ సభ్యుల సమావేశం మరల యీనెల 25న జరుగుతుంది. (ఎ.ఎన్ ఎస్.)

ఖమ్మంలో కాంగ్రెసు అధ్యక్షునికి ఘన సన్మానం

జిల్లా కాంగ్రెసు నిర్ణయం

కొత్తగూడెం, మే 8

ఖమ్మంలో యీ నెల 4న జరిగిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అవసర సమావేశంలో మే 13న వరంగల్ నుంచి ఖమ్మంకు వస్తున్న కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యకు ఘనసన్మానం చేయాలన్న నిర్ణయము తీసుకోబడినది. ఈ సందర్భంలో ఖమ్మం జిల్లా పరిషత్తు తాలూకా మండల కాంగ్రెసు సంఘాలు ఆయనకు స్వాగత పత్రాలు సమర్పిస్తాయి. అదేరోజున ఖమ్మంలో జరిగే ఒకబహిరంగ సభలో కాంగ్రెసుఅధ్యక్షులుశ్రీసంజీవయ్య ప్రసంగిస్తారు.

నిధికిగోవా ప్రజల విరాళం

పాంజిమ్, మే 8

గోవాలోని ప్రజాసంస్థలు, వ్యక్తులు ఇటీవల జాతీయ రక్షణనిధికి 1,452 రూపాయలు విరాళ మిచ్చారు.

కువైత్‌కు ఐక్యరాజ్య సమితి సభ్యత్వం

న్యూయార్క్, మే 8

ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికి కువైత్ పెట్టుకున్న దరఖాస్తును భద్రతా మండలి నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

మే 14న ప్రత్యేకంగా సమావేశం కానున్న జనరల్ అసెంబ్లీ కువైత్ అభ్యర్థనను తప్పకుండా ఆమోదించగలదని భావిస్తున్నారు. అప్పుడు కువైత్ సమితిలో 111వ సభ్యుడుగా అవుతుంది.

దివాన్ దేవిడి వద్ద 12-5-63
ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం
పెద్ద మొత్తంలో గల రంగూన్ టేక్‌వుడ్ దూలములు వాసములు తలుపులు కిటికీలు వంటగది కబోర్డులు జింక్ షీట్లు, ఇనుప కమ్మీలు గర్డర్లు, నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్ క్రాకరీ డ్యూరీలు అలంకరణ వస్తువులు పైకిళ్లు ఎలక్ట్రిక్ మోటార్స్, ఇంజన్లు, ఇతర చిల్లర వస్తువులు: మరియు నడుచుచున్న స్థితిలో గల సెంట్రిఫ్యూజ్ ఆపరేటింగ్ 2 గలవు.
మే 11 శనివారం తనిఖీ.
జె. మూసా అండ్ సన్స్, అక్షనీర్స్
ఫోన్: 44111.

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు 27-5-63 మధ్యాహ్నం 15-0 గం॥ వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ-డోర్నకల్ డబ్లింగ్ సెంట్రల్ రైల్వే డోర్నకల్‌చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పనుల సంఖ్య	పని పేరు	పరిమాణం హండ్రెడ్ వేట్స్	చెల్లించవలసిన ధరావతు పైకం
(1)	(ఖమ్మం మరియు పందిళ్ళపల్లి మధ్యన) 275 మైళ్ళ నుండి 281 మైళ్లవరకు (రైల్వే లైన్ వెంట) ఇంజనీర్‌చే చూపించబడు ప్రకారం రైల్వే ట్రాక్ సైడ్ వెంట అన్నిసూదనలతో అన్ని రాయల్టీలు రుసుములతోసహా హార్డ్‌స్టోన్ బ్యాలెస్టు చేతితోకాని లేక మిషనుతోకాని పగులగొట్టబడిన 2" గేజ్ బి సరఫరా మరియు కుప్పవేయుట.	4,00,000 హండ్రెడ్ వేట్స్	రు. 3,200/-

షెడ్యూలు కలిగియున్న టెండర్ ఫారంను పైన పేర్కొనబడిన పనులకు పెట్టుకు రు. 2/- చెల్లించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయవాడ-డోర్నకల్ డబ్లింగ్ సెంట్రల్ రైల్వే కార్యాలయంనుండి 20-5-1963 పోస్టుద్వారాను 24-5-63 వ్యక్తిగతముగాను పొందవచ్చును.

ప్లాట్లు అమ్మకం

యూనివర్సిటీ ప్రాంతం సమీపమున, విద్యానగర్ వద్ద ప్రతిది 1000 చ. గ. చుమారు వైశాల్యం గల ప్లాట్లు అమ్మకమునకుగలవు. వివరములకు మాతో శుక్రవారములు తప్ప మిగతా రోజులలో సా॥ 5 & 6 గం॥ మధ్యన సంప్రదించవచ్చును.

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్
గిబ్బర్టిరోడ్, హుమాయత్‌నగర్, హైద్రాబాద్,
ఫోన్: 35843.

వినోద, విజ్ఞానముల నొసంగుటకై తారలు సమీపిస్తున్నారు

తెలుగు ఫిలిం తారల ఉత్సవం

తప్పకచూచి ఆనందించండి

విజయవాడ 16-5-63 (గాంధి మున్సిపల్ హైస్కూల్)
హైద్రాబాద్ 17-5-63 (ఫతేమైదాన్)
కర్నూల్ 18-5-63 (కాశిరెడ్డి వెంకటరెడ్డి మహిళా కళాశాల)

5 నాటికలు, నృత్యములు, సంగీతం మరియు వినోద కార్యక్రమాలు

★ యన్. టి. రామారావు, నాగేశ్వరరావు, సావిత్రి, ఎం. లింగమూర్తి, మిక్కిలినేని, కన్నాంబ, లక్ష్మీరాజ్యం, గిరిజ, పేకేటి, కాంతారావు, రాజనాల, సత్యనారాయణ, జమున, రేలంగి, కృష్ణకుమారి, ఎన్. ఎ. రంగారావు, జగ్గయ్య, గుమ్మడి, పద్మనాభం, టి. ఎ. రమణారెడ్డి, జానకి, సూర్యకాంతం, రాజసులోచన, ఘంటసాల మరియు రఘురామయ్య.

జాతీయ రక్షణ నిధికి పురోగమించండి

ముందుగా మీ టిక్కెట్లు బుక్ చేసుకోండి.

హయిద్రాబాద్‌లోని ప్రదర్శనకు ప్రవేశ రుసుము :
రు. 100/- 25/- 10/- 5/- 3/-

టికెట్లు లభించు ప్రదేశములు:- (1) రాష్ట్ర సమాచార కేంద్రం, ముకరంజాహిరోడ్, (2) ఉత్సవ కార్యాలయం, ఫతేమైదాన్.

1—5—1963 తరువాత పోస్టాఫీసునుండి టికెట్ విలువకంటె 10 రెట్లు విలువగల జాతీయ రక్షణ సర్టిఫికెట్లు కొన్నవారు ఉత్సవమునకు సంబంధించిన టికెట్లు ఉచితముగా పొందవచ్చును.

హైద్రాబాద్ ఫతేమైదాన్‌లోని, ఉత్సవ కార్యాలయపు టెలిఫోన్ నెం: 35468.

ఫతేమైదాన్ వద్ద పోస్టల్ అధికార్లు ప్రత్యేక కౌంటర్ తెరిచియున్నారు. అక్కడ జాతీయ రక్షణనిధి సర్టిఫికెట్లుకొనవచ్చును.

(డి. ఐ. పి. ఆర్. ఆం. ప్ర.)

చాలా పెద్ద డెట్ ప్యాకెట్
ఇప్పుడు చాలా పెద్ద పొదుపైన
డెట్ ప్యాకెట్‌తో

ఉచితంగా
స్టెయిన్‌లెస్ స్టీల్
పెద్ద చెంచా లభించును

పెద్ద సైజుకు రెట్టింపు, సరకు రెట్టింపు, మీ సొమ్ముకు మించిన సరకు-అదే కొత్త, చాలా-పెద్ద, డెట్ ప్యాకెట్. ఉపయుక్తమైన బహుమతి-స్టెయిన్‌లెస్ స్టీల్ చెంచా సహా అది లభించుచున్నది. ఎక్కువ డెట్. వాటముగా ప్యాక్ చేయబడిన ఎక్కువ డెట్, మీ బట్టలను అతి తెల్లగాను, అతి కాంతిగాను పుతుకుతుంది.

సరకు ఉన్నంత వరకు
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

shilpi som 28 tel

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనికై పర్సంటేజ్ ప్రాతిపదికపై 1963 మే 31 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 1 గంటవరకు నిర్ణీత ఫారములపై సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడును.

	పనివ్యయం అంచనా	డిపాజిట్ ధనం
పెద్దపల్లి - పొలనూర్ల మధ్య క్రాసింగ్ స్టేషన్ పర్చాటు.	రు 70 వేలు	రు 1800

పని ప్రారంభించాల్సిందిగా ఉత్తర్వులందజేయబడిన పిమ్మట 12 నెలల్లోగా పనిపూర్తి కావించబడాలి.

రు 2 చెల్లింపుపై అధికారి టెండరు ఫారాలను, ఇతర వివరాలను సికింద్రాబాద్, సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఎన్జినీయర్ ఇంజనీర్ "వర్క్స్") నుండి పొందవచ్చును.

వేలం ప్రకటన

హైదరాబాదు నగరమునందలి కందికల్ మెట్లలో ఛత్రీనాకావద్దనున్న "లక్ష్మీదేశ్వరబాగ్" అను రాజారాయ్ రాయన్ ఎస్టేటుకు సంబంధించిన సుమారు 10 ఎకరముల విస్తీర్ణముకలిగి, 3 మోట బావుల ద్వారా సేద్యము చేయుటకు అవకాశముగల భూమిని సంవత్సరము పాటు అనగా జూన్ 1963 మొదలు మే 1964 అంతము వరకును సేద్యముచేయు హక్కును వేలముద్వారా అందరికంటె ఎక్కువపాట పాడినవారికి స్వాధీనము చేయబడును.

వేలమునకు సంబంధించిన ఇతర నిబంధనలు వేలమునకు ముందుగా తెలుపబడును లేదా క్రింద నుదహరించిన రిసీవరు వారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

వేలము 19 మే 1963 తేదీ సాయంత్రము 4 గంటలకు లక్ష్మీదేశ్వరబాగ్‌లో పాడబడును.

వేలము పూర్తికాగానే నాల్గవభాగము రొక్కమును, సేబారా వేలము మంజూరైన తక్షణము మిగిలిన రొక్కమును జాబులు చేయవలసియుండును.

హరనారాయణలాల్, బి. ఏ. ఎల్. ఎల్. బి.
ఆంధ్రప్రదేశ్ హైకోర్టుచే 1956లో చెందిన C. S. 16 లో నియమింపబడిన రిసీవరు, హైకోర్టు ఎస్టేటు, రాజా రాయన్ కార్యాలయము, పనపర్తి బిల్డింగ్స్ హైదరాబాద్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
కమిషనర్ కార్యాలయం
హైదరాబాద్-(ఆం. ప్ర.)

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తిరిగి పిలువబడు

టెండర్ నోటీసు

డీలర్లు నుండి సరైన సమాధానం లేనందున 1963-64 సం॥ నకు కావలసిన మోటార్ వాహనముల విడిభాగముల సరఫరాకు తిరిగి పిల్చు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు డిప్యూటీ కమిషనర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌చే హైదరాబాద్ దారూషఫా కార్యాలయంలో 15-5-1963 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు అందునట్లు పంపవలెను. అట్టి టెండర్లు అదేరోజు సా॥ 3-0 గం॥ వారైనా టెండరుదార్లు లేక అధికారం పొందిన ఏజంట్లు సమక్షంలో డిప్యూటీ కమిషనర్‌చే తెరువబడును.

కోరబడిన అంశముల షెడ్యూలు మరియు టెండర్ నిబంధనలతో గల టెండరుఫారములు (మార్చుటకు వీలులేనట్టివి) కాసికి రు. 1/- చెల్లించి మున్సిపల్ స్టోరునుండి 15-5-1963 వరకు పొందవచ్చును. ఏ పరిస్థితిలోను టెండర్ ఫారమునకు చెల్లించిన సొమ్ము వాపసు యివ్వబడదు.

కొటేషనులు అన్నిపన్నులతో సహా కలిసి యుండవలెను. అన్ని కొటేషనులవెంట నమూనాలు జతపరచి వుండవలెను.

ఇతర వివరములను దిగువ సంతకంచేసిన వారి కార్యాలయం నుండి 15-5-1963 వరకు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

ఎమ్. లోకనాథం ఐ. ఎ. ఎస్.
కమిషనర్.

అద్భుతమైన 0 వ సంయుక్త వారం

నిద్రాదేవిని వీడకుంటే... ఉద్యోగాలు ఊడునండోయ్!

అన్నపూర్ణాపిక్చర్స్ బడుపుకున్న అమ్మాయిలు నిర్మాత వి. మధుసూదనరావు B.A దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు నవయుగ

దీపక్ హైదరాబాదు ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజలి సికింద్రాబాదు ఆటలు: 2-30, 6-15, 9-30. నవయుగ రిలీజ్.

Edited Printed Published by N. Narsoth m Reddy M A. for the Golkonda Publications Ltd at Golkonda Printing press Hyderabad (A. P)

పాత క్రొత్తలనుండి మంచిని గ్రహించాలి

దేశ ఐక్యతాపరిపోషణ ప్రధానమైనది

ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 8

పురాతన మరియు ఆధునిక జాగరికతలనుండి ప్రజలు మంచిని గ్రహించాలని ప్రధాని నెహ్రూ గత రాత్రి కోరారు. సనాతన ధర్మ ఉద్యమ స్థాపకులు పండిత దీనదయాళు జన్మదిన శతాబ్ది ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని, దేశ ప్రజలు పాత విషయాలనే అంటిపెట్టుకొని క్రొత్తవానిని గ్రహించకపోతే దేశప్రగతి మందగించగలదన్నారు. బ్రిటిష్ పాలనాకాలములో భారత దేశము చాలా కాలముగా అంటిపెట్టుకొని ఉన్నపునాదులు కదిలాయి. సాంకేతిక శాస్త్రీయ రంగాలలో మనము అభివృద్ధిని సాధిస్తున్నాము. ఈ అభివృద్ధి వల్ల భారత దేశము సుసంపన్నం కాగలదు. రామమోహన్ రాయ్, వివేకానంద, పండిత దీనదయాళ్ లాంటి వారలవల్ల మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు క్రొత్త మార్పుల జోడించుకొని కాలపు తాకిడులకు తట్టుకొనగలిగాయి. మన సంస్కృతి ఈవిధంగా సచైతన్యముగా సజీవముగా ఉన్నది అని ప్రధాని వివరించారు.

ప్రధాని ఇంకా ఇలా తెలిపారు:

భారత దేశములాంటి విశాల దేశములో ఐక్యత అనేది ప్రాతిపదిక అవశ్యకత. చరిత్రగూడా మనకు చెప్పుతున్నదిదే. అక్బర్ గొప్ప సామ్రాజ్యాన్ని సృష్టించాడంటే దానికి కారణము అతను ఐక్యతను సాధించడానికి గట్టిగా కృషిచేయడమే. అప్పటి ఐక్యత అతర్వాత వచ్చిన పాలకుల కాలంలో నశించినది. దానితో దేశము తిరిగి అధోగతికి వెళ్ళినది. ఐక్యతే దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్లుతుంది. ప్రగతిని సాధిస్తుంది. ఇతర మతాలకు భంగము కలిగించని విధముగా ప్రతిమతం అభివృద్ధి చెందవచ్చును. ఇదేసూత్రం మన విదేశాంగ విధానానికి ప్రాతిపదిక. ఇతర దేశాలతో ఎట్టి సైనిక ఒప్పందాలకు దిగ[redacted] దలుస్తున్నది. [redacted] వారు.

ఈ సమావేశం ప్రధాని [redacted] అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను వచ్చే సంవత్సరం నుండి బుద్ధజయంతిని ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలని ఒక తీర్మానం ద్వారా కోరింది.

ఇక్కడి మహాబోధి సంఘం సొసైటి అనాథశరణాలయవాసులకు సంతోషగృహ నివాసులకు వస్త్రాల పంచిపెట్టింది.

ఆకాశవాణి విద్యా కార్యక్రమాలు

సంప్రదింపుల సంఘ సమావేశం చర్చలు

హైదరాబాదు, మే 8

1963-64లో ప్రసారం చేసేందుకు రూపొందించిన విద్యా కార్యక్రమాలు యీవేళ సాయంత్రము 4-30 గంటలకు ఇక్కడ ఆకాశవాణి కేంద్రము ఆవరణలో జరిగిన పాఠశాలా కార్యక్రమాల ఉమ్మడి సంప్రదింపుల సంఘం సమావేశములో చర్చింపబడ్డాయి. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర డైరెక్టరు శ్రీ వి. కృష్ణమూర్తి ఆసమావేశానికి అధ్యక్షత వహించారు.

అత్యవసర పరిస్థితిని గురించిన పాఠశాలా కార్యక్రమాలకు యీ సంస్థ స్థూలంగా ఆమోదం తెలిపింది. అత్యవసర పరిస్థితిని గురించి భారతదేశము ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని గురించి పాఠశాల విద్యార్థులు తెలుసుకునేందుకు యీ కార్యక్రమాలు తోడ్పడుతున్నాయని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఇప్పుడు ప్రసారమవుతున్న మామూలు కార్యక్రమాలకు తోడు విద్యార్థుల గోష్ఠులను కూడా వచ్చే విద్యా సంవత్సరములో ప్రసారము చేయగలపెట్టారు.

జాతీయ పతాకను గౌరవించే విధానము జాతీయ గీతాన్ని ఆలాపించే విధానము ఆకాశవాణి పాఠశాలా కార్యక్రమాల ద్వారా బోధించాలని కొందరు సభ్యులు సూచించారు.

పాఠశాలల అధికారులు ఆకాశవాణి విద్యాకార్యక్రమాలపట్ల ఆసక్తి చూపడము లేదని కొందరు సభ్యులు సూచించారు. ఆకాశవాణి కేంద్రానికీ పాఠశాలలకూ మధ్య సూటి సంబంధాల నేర్పరచాలని తలపెట్టబడింది.

ఓలు ఎపెక్సు ప్రైమరీ కోపరేటివ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం

హైదరాబాద్, మే 8

మొన్న యిక్కడ జరిగిన ఓల్ ఎపెక్సు, ప్రైమరీ కోపరేటివ్ ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో సంస్థకు జరిగిన యెన్నికలలో నూతన కార్యవర్గానికి యీ దిగువ వారు యెన్నికయినారు. అధ్యక్షు, వుపాధ్యక్షులు శ్రీయుతులు కె. కోమరయ్య, ఎ. వెంకటేశ్వరరావు, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు కిశోర్ దత్తు, కె. ముత్యాలు. కోశాధికారి శ్రీ కె. బాలిరెడ్డి. సభ్యులు శ్రీ కె. హనుమంతరావు, శ్రీ బాలయ్య.

సరళ సంస్కృత పరీక్షా ఫలితాలు

గుంటూరు, మే 8

కొంబాయి భారతీయ విద్యాభవన్ వారిచే గత మార్చిలో జరుపబడిన సరళ సంస్కృత పరీక్షలలో ఈ క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారని సంస్కృత విశ్వపరిషత్ గుంటూరు శాఖా కార్యదర్శి శ్రీ నేతి సుబ్బారావు తెలియజేస్తున్నారు.

సంస్కృత ప్రారంభ:- విశేష యోగ్యత:- 256 271. ప్రథమ శ్రేణి: 261 263 266 267. ద్వితీయ శ్రేణి: 262 269 270. తృతీయ శ్రేణి: 264 265 268.

సంస్కృత ప్రవేశ: విశేష యోగ్యత: 125 మాత్రం. ప్రథమ శ్రేణి: 115 119. ద్వితీయ శ్రేణి: 121 127 128. తృతీయ శ్రేణి: 117 మాత్రం.

సంస్కృత పరిచయ: ప్రథమ శ్రేణి: లేరు. ద్వితీయ శ్రేణి: లేరు. తృతీయ శ్రేణి: 47 48 50 51.

సంస్కృత కోవిద, ప్రథమ శ్రేణి: లేరు. ద్వితీయ శ్రేణి: 14 మాత్రము. తృతీయ శ్రేణి: 13 మాత్రం.

కలకత్తాలో బుద్ధ జయంతి ఉత్సవాలు

కలకత్తా, మే 8

బుద్ధ ధర్మాంకురసభ నిన్న ఇచ్చట 2507 వ బుద్ధ జయంత్యుత్సవాల జరిపింది.

పశ్చిమ బెంగాల్ శాసన మండలి డిప్యూటి చైర్మన్ డాక్టర్ ప్రతాపచంద్ర గుహరాయ్ ఈజయంత్యుత్సవాలకు అధ్యక్షతవహిస్తూ ప్రస్తుత సంక్షోభ సమయంలో బుద్ధుని బోధనల అవశ్యకతను [redacted] పేర్కొన్నారు.

కలకత్తాలో బుద్ధ జయంతి ఉత్సవాలు

నిరాజుద్దీన్ కేసు విషయమై పూర్తి దర్యాప్తు

లోక సభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 8

నిరాజుద్దీన్ అండ్ కంపెనీ కేసు విషయమై పూర్తి దర్యాప్తు నిర్వహించే బాధ్యత ఒప్పగించేందుకుగాను సుప్రీం కోర్టుకు చెందిన ఒక న్యాయమూర్తి పేరు సూచించవలసినదిగా ప్రధాని శ్రీ నెహ్రూ భారత ప్రధాన న్యాయమూర్తిని కోరారు.

ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న లోక సభలో చేసిన ప్రకటన ప్రధానాంశాలు ఇవి:

మెస్సర్స్ నిరాజుద్దీన్ అండ్ కంపెనీ వద్ద నుంచి ప్రభుత్వ నేరపరిశోధన శాఖ సంపాదించిన పత్రాలను, ఇందుకు సంబంధించిన ఇతరపత్రాలను ఇకపై తీసుకోవలసిన చర్యను గురించి లేదా జరపవలసిన దర్యాప్తును గురించి సాక్షి సలహా ఇచ్చే నిమిత్తం అటార్నీ జనరల్ పరిశీలించేందుకుగాను ఏర్పాటు చేశానని సభవారికి నేను ఇంతకు పూర్వమే తెలియజేశాను. కాని ప్రస్తుత పరిస్థితిలో అటార్నీ జనరల్ పూర్తి దర్యాప్తు జరపలేరు. అలా పూర్తి దర్యాప్తు నిర్వహించటానికి ఆయనకు వీలులేకపోయింది. తమకు అందిన పరిమిత సాక్ష్యాధారాలనుబట్టి ఆయన యీ బాధ్యతను నిర్వహించవలసి వచ్చింది. వీటిని ఆధారముగా తీసుకొని నిరాజుద్దీన్ పత్రాలలో శ్రీ కేశవదేవ మాలవీయకు సంబంధించి కేసిన నమోదుల విషయమై పూర్తి దర్యాప్తు జరిపించవలసినదిగా ఆయన సలహా యిచ్చారు.

అటార్నీ జనరల్ ఇచ్చిన సలహా విషయం నేను శ్రీ కేశవదేవ మాలవీయకు తెలియపర్చాను. వాస్తవ విషయాలు తెలుసుకునేందుకూ, అటార్నీ జనరల్‌కు అందని అనేక పత్రాలను పరిశీలించేందుకు పూర్తి దర్యాప్తు జరపడానికి శ్రీ మాలవీయ అంగీకరించారు.

రక్షణచట్టంక్రిందఅమలు జరిగిన నిర్బంధాలు

చెల్లనేరవని 5గురు న్యాయమూర్తుల అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 8

భారత రక్షణచట్టం మరియు దాని నిబంధనలక్రింద వ్యక్తులను నిర్బంధించుటకై యిచ్చిన అధికారం చెల్లనేరదని అది రాజ్యాంగ విరుద్ధమని (5 గురు ప్రముఖ న్యాయశాస్త్ర పారంగతులు శ్రీయుతులు యం. సి. సెటల్వాడ్, ఎస్. సి. చగ్లా, ఎ.వి. విశ్వనాథ శాస్త్రి, యం. కే. నంబియార్, సర్దార్ ప్రసాద్ ప్రభృతులు మేజారిటీగా తెలుస్తున్నది. దేశంలో యే రక్షణ ఆత్యయిక పరిస్థితులలో కూడా రాజ్యాంగంలో 19వ అర్టికల్ మినహా రాజ్యాంగంలో వ్యక్తులకు యిచ్చబడ్డ పార్లమెంటుకు లేదన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేశారు.

భారత రక్షణ చట్టం క్రింద నిర్బంధించబడ్డ ఒక డిటెన్యూ కేసులో యీ న్యాయవాదులు విడివిడిగా పై అభిప్రాయాన్ని తెల్లడించారు. వారు యిచ్చిన అభిప్రాయాల పరిశీలన కొరకు ప్రధాని శ్రీ నెహ్రూకు కొంత మంది పార్లమెంటు సభ్యులకు పంపబడ్డాయి. ప్రధాని వాటిని దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు భావింపబడుచున్నది.

నేడే చూడండి!

శ్రీ మురుగన్ పిక్చర్స్:

నిరపరాధి

దర్శకత్వం:
చిత్రపు నారాయణమూర్తి.

సంగీతం:
మా రెడ్డి.

[redacted] ఎ. నాగేశ్వరరావు, సద్దాని, [redacted]

కమల్ - హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30.

మినర్వా - సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయం

టెండర్ నోటీసు

1963-64 సంవత్సరమునకు గ్రావెల్ స్టోన్ మెటల్ 1/4", 3/8", 1/2", 1½", 1", నుంచి 1/2" సైజులు మెటల్ రద్దీ మరియు పరిశుభ్రమైన మూసీనది ఇసుక సరఫరాకు సీల్డు కోటేషనులు కోరబడుచున్నవి. టెండర్ నిబంధనలు వివరములను (ఇంజనీరింగ్ అకౌంట్స్ బ్రాంచి సికింద్రాబాద్ డివిజన్) ఆఫీసులో చూడవచ్చును.

కోటేషనులు అసిస్టంట్ సిటీ ఇంజనీర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్‌నందు పుంచబడినవాటిలో 16-5-1963 మధ్యాహ్నం 1-0 గం. వరకు వుంచవలెను.

(ఎం. జాఫర్ మొహియుద్దీన్)
అడిషనల్ డిప్యూటీ కమిషనర్ తరఫున.
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్, డివిజన్.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనికై నిర్ణీత ఫారాలపై టెండర్లు 24-5-1963 మధ్యాహ్నం 1 గంటవరకు స్వీకరించబడును.

	పనివ్యయం అంచనా	డిపాజిట్ ధనం
మెట్టుగూడా-సిగ్నల్ కమ్యూనికేషన్-వర్క్షాపు-ఫోర్మన్ కార్యాలయ నిర్మాణం-ఉత్తరాదు నూతన కాంపౌండ్ గోడ పునర్నిర్మాణం-గోడ పైన బార్బెడ్ వైర్ ఫెన్సింగ్‌తో.	రు 55 వేలు	రు 1450

పని ప్రారంభించాల్సిందిగా ఉత్తర్వులందజేయబడిన పిమ్మట 6 నెలలలోగా పనిపూర్తి కావించబడవలెను.

రు 2 చెల్లింపుపై అధికారి టెండరు ఫారాలను, ఇతర వివరాలను సికింద్రాబాద్, సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఎన్జినీయర్ ఇంజనీర్ "వర్క్స్")ను కలుసుకోవచ్చును.

ఉత్తమ కథాంశము నిండు వినోదవంతమైన చిత్రం

రీగల్ టాకీస్-ఖైరతాబాద్.

అలయిడ్ ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

తారా: ఎ. నాగేశ్వరరావు, సి. ఎస్. ఆర్. ఆంజనేయులు, లక్ష్మీరాజ్యం, సరోజ, శివరావు తదితరులు.

గమనిక:- నేడు రెండాటలు: 6-30, 9-30.
శుక్ర, శని, ఆదివారాల్లో 3 ఆటలు: 2-30. 6-30, 9-30.
—డి. వి. సుబ్బారావు.

కాలేజి గర్ల్స్ - బాయ్స్

పెళ్ళిఅయినవాళ్ళు - కానివాళ్ళు

ఆబాల గోపాలం ఎటు వెళుతున్నారు?

నేడు ఉ॥ 11 గం. ఆటతో మొదలు

అందరి కథాకలసివున్న చిత్రం

అదిచూచి — తమ కవ్వింపులు, నవ్వింపులు, ప్రేమలు, విరహాలు, రహస్య వివాహాలు, అపనిందలు, అగ్నిపరీక్షలు, పరిహాస్యాలు తమ కళ్ళారాచూచి, చెవులారా విని, మనసారా ఆనందించాలని

హైదరాబాదు అబిడ్స్ రోడ్డులో సాగర్ టాకీస్‌కు- & సికింద్రాబాదులో ఎయిర్ కండిషన్డు థియేటర్ ప్యారడైజ్ సినిమా హాలుకు

త్వర త్వరగా వెళుతున్నారు. క్యూలో నిలచి టిక్కెట్స్ తీసుకుని

వాల్టా ప్రొడక్షన్స్:

పరువు ప్రతిష్ఠ



చూస్తారు! మీరూ చూడండి!!

అందర్నీ అలరించే అనమానా సాంఘిక చిత్రం.

రోజూ 4 ఆటలు:
పగలు 11-00, 2-30, 6-00, రాత్రి 9-30.

అటుం వోల్లో అడ్వాన్సు బుకింగ్ సౌకర్యం ఉంది.

లక్ష్మి వరంగల్ & ప్రభాత్ విశాఖపట్నంలో కూడా విడుదల.

నటీనటులు:- అంజలీదేవి, ఎస్. టి. రామారావు, గిరిజ, రేలంగి, రజాన్ బాబు, నుమ్మడి, మాధవకాంతం, మిక్కిలినేని, సుజాత, చలం, జానకీదేవి, రాజనాల, మాస్టర్ బాబు, బాలకృష్ణ, సత్యనారాయణ, కార్టూన్ మొ॥

మాటలు: సముద్రాల జూనియర్.
సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు.

పాటలు:
శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, నారాయణరెడ్డి, రాజశ్రీ.

కెమెరా: కమల్ ఘోష్.

నేడే చూడండి! మళ్లీ చూస్తారు!!

(S. K. P.) వాణీ రిలీజ్